


https://www.sreechakranews.com


# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 11 | సంచిక 48 | కర్నూలు | బుధవారం మార్చి 25 2026

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi






# విభజనకు వేళాయె..!

- డీలిమిటేషన్‌కు కేంద్రం పచ్చ జెండా
- ఇప్పట్లో ఉండదనుకున్న పునర్విభజన అనూహ్యంగా తెరపైకి..
- 2011 జనాభా ప్రాతిపదికనే నియోజకవర్గాల విభజన అని ప్రకటన
- ఉమ్మడి జిల్లాలో ఆరు అసెంబ్లీ స్థానాలు పెరిగే అవకాశం
- కర్నూలు జిల్లాలో మరో ఎంపీ స్థానానికి చాన్స్
- మహిళలకు 33% రిజర్వేషన్
- మహిళా జనాభా ఆధారంగా సీట్ల కేటాయింపు




కర్నూలు, మార్చి 24 : (శ్రీచక్ర ప్రతినిధి) నియోజకవర్గాల పునర్విభజనకు కేంద్ర ప్రభుత్వం పచ్చ జెండా ఊపింది. ఇప్పట్లో డీలిమిటేషన్ ఉండదని భావించిన వారందరి అంచనాలను తలకిందులు చేస్తూ 2011 జనాభా లెక్కల ప్రకారమే నియోజకవర్గాలను పెంచనున్నట్లు ప్రకటించింది. దీంతో దేశంలోని లోక్ సభ స్థానాలతోపాటు 28 రాష్ట్రాల్లోని అసెంబ్లీ స్థానాలను 50 శాతం మేర పెంచాలని నిర్ణయించింది. ఇందులో 33% స్థానాలను మహిళలకు రిజర్వేషన్ చేయనుంది. దీంతో రాజకీయంగా రాణించాలనుకునే మహిళలకు ఇది వరమని చెప్పవచ్చు. అలాగే ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేయాలని ఉవిళ్లూరుతున్న ఆశావహుల్లో మళ్లీ ఆశలు చిగురించాయి. ఎక్కడెక్కడ నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందా అన్న అంశాలపై అంచనాలు మొదలయ్యాయి. ఏ ప్రస్తుతం ఉన్న స్థానాలు రాష్ట్రంలో ప్రస్తుతం 175 శాసనసభ స్థానాలు ఉన్నాయి. ఇవి 262 లేదా 63 స్థానాలకు పెరిగే అవకాశం ఉంది. అలాగే లోక్ సభ స్థానాలు 25 ఉండగా 37 లేదా 38 కి పెరగనున్నాయి. ఇందులో 86 లేదా 87 స్థానాలు మహిళలకు రిజర్వేషన్ ద్వారా దక్కనున్నాయి. పెరగనున్న అసెంబ్లీ స్థానాలను కలుపుకొని 33 శాతం రిజర్వేషన్ తో 12 లేదా 13 స్థానాలను మహిళలకు రిజర్వేషన్ చేయనున్నారు.ఏ ఉమ్మడి కర్నూలు జిల్లా విషయానికొస్తే.. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ప్రస్తుతం 14 అసెంబ్లీ, రెండు పార్లమెంటు స్థానాలు ఉన్నాయి. వీటిలో కర్నూలు జిల్లాలో ఏడు, నంద్యాల జిల్లాలో ఏడు శాసనసభ స్థానాలు ఉన్నాయి. కర్నూలు, నంద్యాల పార్లమెంట్ స్థానాలుగా కొనసాగుతున్నాయి. అయితే 14 అసెంబ్లీ స్థానాలకు గాను ఆరు నియోజకవర్గాలు కొత్తగా ఏర్పాటు కానున్నట్టు అంచనాలు వెలువడుతున్నాయి.ఏ పెరగనున్న అసెంబ్లీ స్థానాలు ఇవే..! కర్నూలు జిల్లా విషయానికొస్తే మొదటగా కర్నూల్ నియోజకవర్గాన్ని పునర్ విభజించనున్నట్టు తెలుస్తోంది. కర్నూలు -1 కర్నూలు-2 నియోజకవర్గాలుగా ఏర్పాటు కానున్నాయని సమాచారం. కర్నూల్ రూరల్ మండలంలోని కొన్ని గ్రామాలు ప్రస్తుతం కోడుమూరు నియోజకవర్గంలో ఉన్నాయి. ఈ గ్రామాలన్నింటిని కలిపి కర్నూలు నియోజకవర్గనీలోనే చేర్చి కొత్త నియోజకవర్గాన్ని ఏర్పాటు చేయనున్నారు. అలాగే పాణ్యం నియోజకవర్గానికి సంబంధం లేకుండా ఉన్న కల్లూరును రెండో స్థానంగా ఏర్పాటు చేస్తారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. వాస్తవానికి పాణ్యం నియోజకవర్గం నంద్యాల జిల్లా కేంద్రానికి సమీపంగా ఉంటుంది. కల్లూరు మాత్రం కర్నూలు నగరంలో అంతర్భాగంగా ఉంది. అలాంటి కల్లూరు నుంచి తీసుకెళ్లి పాణ్యం నియోజకవర్గంలో కలిపారు. పాలనాపరంగా ఇది చాలా ఇబ్బందికరంగా మారింది. అందువల్ల ఓర్వకల్లు మండలాన్ని కలుపుకొని కల్లూరును ప్రత్యేక నియోజకవర్గంగా ఏర్పాటు చేయనున్నారని సమాచారం. అలాగే ఆలూరు పత్తికొండ నియోజకవర్గాలు పెద్ద స్థానాలుగా ఉన్నాయి. ఈ రెండు స్థానాల నుంచి కొన్ని మండలాలను వేరు చేసి ఒక నియోజకవర్గంగా ఏర్పాటు చేయనున్నట్టు తెలుస్తోంది. అలాగే ఆదోని నియోజకవర్గం కూడా రెండుగా ఏర్పాటు కానుందని సమాచారం. అలాగే ఆదోని పార్లమెంటు స్థానంగా కూడా అయ్యే అవకాశం ఉన్నట్టు అంచనాలు అందుతున్నాయి.ఏ నంద్యాల జిల్లా విషయానికొస్తే.. నంద్యాల జిల్లాలో కూడా రెండు లేదా మూడు స్థానాలు పెరిగే ఛాన్స్ కనిపిస్తోంది. మొదటగా నంద్యాల నియోజకవర్గాన్ని రెండుగా విభజించనున్నారని సమాచారం. నంద్యాల వన్, టు నియోజకవర్గాలుగా విభజన జరగనుందని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. ఇప్పటివరకు శ్రీశైలం నియోజకవర్గంలో ఉన్న మహానందిని నంద్యాల టు నియోజకవర్గంలో కలపనున్నట్టు సమాచారం. అలాగే గతంలో అసెంబ్లీ స్థానంగా కొనసాగిన కోవెలకుంట్లను కూడా తిరిగి నియోజకవర్గంగా ఏర్పాటు చేయనున్నారు. వీటితోపాటు అవకాశం ఉంటే ఇంకో స్థానం కూడా పెంచనున్నట్టు తెలుస్తోంది. ఏదేమైనా ఈ నియోజకవర్గాల పునర్విభజన పరిపాలన సౌలభ్యం కోసం ఉపయోగపడుతుందని చెప్పవచ్చు. అలాగే మరి కొంతమందికి ఎమ్మెల్యే అయ్యే అవకాశం దక్కనుందని చెప్పవచ్చు.

## ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని కలిసిన ఫోర్సెస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు



ఢిల్లీ, మార్చి 24 (శ్రీచక్ర) : న్యూ ఢిల్లీలోని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరిని ఆమె నివాసంలో మంగళవారం ఫోర్సెస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, రిటైర్డ్ ఐ జి లు, ఏ డి జి లు,, సి ఐ ఎస్ ఎఫ్ డి ఐ జీ స్థాయి అధికారులు మర్యాద పూర్వకంగా కలిసి వారి సమస్యలు, ఫోర్సెస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతిపాదనలు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి తెలియజేయడం జరిగింది. ఈ అంశాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లి, అవసరమైన విధాన మార్పుల కోసం పార్లమెంట్‌లో ప్రస్తావిస్తానని వారికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హామీ ఇచ్చినట్లు చెప్పారు.

## పశ్చిమాసియాలో పరిణామాలపై మోదీ అధ్యక్షతన 25న అఖిలపక్ష సమావేశం



న్యూఢిల్లీ:(శ్రీచక్ర) పశ్చిమాసియాలో తలెత్తిన పరిణామాలపై కేంద్ర ప్రభుత్వం ఈనెల 25న అఖిలపక్ష సమావేశం నిర్వహించనుంది. బుధవారం సాయంత్రం 5 గంటలకు ఏర్పాటు చేయనున్న ఈ సమావేశానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షత వహించనున్నట్టు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఈ సమావేశంలో రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ సైతం హాజరయ్యే అవకాశం ఉంది.ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ మధ్య యుద్ధం నాలుగో వారానికి చేరుకోవడం, ఆ ప్రభావం భారత్‌లో చమురు, గ్యాస్ పంపిణీపై పడుతుండటంపై పార్లమెంటులో సమగ్ర చర్చ జరగాలని విపక్షాలు పట్టుబడుతున్నాయి. ఈ నేపథ్యంలో యుద్ధ ప్రభావంతో దేశం ఎదుర్కొంటున్న సవాళ్లపై ప్రధానమంత్రి సోమ, మంగళవారం ఉభయసభల్లోనూ మాట్లాడారు. దీనికి ముందు విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్, పెట్రోలియం శాఖ మంత్ర హర్దీప్ పురి సైతం లోక్‌సభ, రాజ్యసభలో ప్రకటనలు చేశారు. ఈ క్రమంలో పార్లమెంటులో చర్చకు మారుగా అఖిలపక్ష సమావేశం ఏర్పాటుకు కేంద్రం నిర్ణయం తీసుకుందని చెబుతున్నారు.పశ్చిమాసియాలో ఘర్షణల ప్రభావం ప్రపంచ దేశాలపై పడిందని ప్రధాని మోదీ తన ప్రసంగంలో పేర్కొన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో పాటు ప్రజల జీవితాలపై యుద్ధం ప్రభావం చూపుతోందన్నారు. భారత్ సైతం అసాధారణ సవాళ్లు ఎదుర్కొంటోందని, యుద్ధ ప్రభావం దీర్ఘకాలం కొనసాగే పరిస్థితి కనిపిస్తోందని చెప్పారు. కరోనా సమయంలో ఇలాంటి సవాళ్లనే ఎదుర్కొన్నామని, ఇప్పుడు మళ్లీ అదే తరహా సవాళ్లను దేశ ప్రజలంతా కలిసికట్టుగా ఎదుర్కోవాలని కోరారు. ఉద్రిక్తతలు తగ్గించడం, హోర్ముజ్ జలసంధిని తెరిపించడం ప్రభుత్వం ముందున్న లక్ష్యమని, చర్చలు, దౌత్యం ద్వారా పశ్చిమాసియాలో శాంతి నెలకొనాలని భారత్ కాంక్షిస్తోందని చెప్పారు.

## జల్ జీవన్ మిషన్ 2.0పై కేంద్రంతో ఏపీ ప్రభుత్వం ఎంఓయూ



అమరావతి, మార్చి 24 (శ్రీచక్ర) జల్ జీవన్ మిషన్ 2.0పై కేంద్ర ప్రభుత్వంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంఓయూ చేసుకుంది. ఈ మేరకు ఢిల్లీలోని కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖలో కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వ అధికారులు సంతకాలు చేశారు. పల్లెల్లో ప్రతి ఇంటికీ సురక్షిత మైన తాగునీరు అందించాలనేది జల్ జీవన్ మిషన్ 2.0 లక్ష్యం. ఢిల్లీలో జరిగిన ఎంవోయూ కార్యక్రమంలో కేంద్రమంత్రి సీఆర్ పాటిల్, క్యాంప్ కార్యాలయం నుంచి జూమ్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు, వర్చువల్‌గా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హాజరయ్యారు. 2028 డిసెంబర్ నాటికి 'హర్ ఘర్ జల్' సాకారం చేసేలా కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు ఎంఓయూ చేసుకున్నాయి. జేజేఎంను 2028 వరకు పొడిగిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. సేవలు, ప్రజల భాగస్వామ్యంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాయి. జల్ జీవన్ మిషన్ కొనసాగిస్తూ కేంద్ర కేబినెట్ నిర్ణయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

**ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం: సీఆర్ పాటిల్** జల్ జీవన్ మిషన్ 2.0లో ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం అనంతరం ఢిల్లీ నుంచి వర్చువల్‌గా కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ మాట్లాడారు. వివిధ రాష్ట్రాల నుంచి వస్తున్న విజ్ఞప్తుల మేరకు జల్ జీవన్ మిషన్ 2.0కు అనుమతులు ఇస్తూ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రధాని నరేంద్ర మోదీతో ఈ విషయంపై సంప్రదించారని తెలిపారు. ఈ మిషన్ పొడిగింపు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన ప్రతిపాదనకు ఆయనకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. జల్ జీవన్ మిషన్ కార్యక్రమం మొదటి దశలో 16 కోట్ల మంది గృహాలకు కొళాయి లు ఇచ్చామని ప్రస్తావిం చారు. ఈ ప్రాజెక్టులో జరిగిన కొన్ని లోపాలను సవరించి నిర్వహణ కూడా చేపడుతున్నామని వివరించారు. మరో 3 కోట్ల ఇళ్లకు సురక్షితమైన తాగునీటిని అందించాల్సి ఉందని తెలిపారు. 2024 కంటే ముందు మం జూరైన పథకానికి అనుగు ణంగానే ఈ మిషన్ పొడిగిం చినట్లు వెల్లడించారు. ఏపీలో నీటి నాణ్యతను పరీక్షించేందుకు చర్యలు చేపట్టామని సీఆర్ పాటిల్ పేర్కొన్నారు.

## మిట్టల్ ప్రాజెక్ట్ ఉత్తరాంధ్రకు వరం

### ఇక్కడి పారిశ్రామిక అభివృద్ధిలో కీలకం
### కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

న్యూఢిల్లీ,మార్చి24(శ్రీచక్ర) : అనకాపల్లిలో మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు ఏపీ పారిశ్రామిక రంగంలో చారిత్రాత్మక ఘట్టమని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానిం చారు. అనకాపల్లిలో మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర తలరాతను మార్చనున్న మెగా స్టీల్ ప్లాంట్ ప్రాజెక్ట్ ఇదని పేర్కొన్నారు. దేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ గ్రీన్‌ఫీల్డ్ స్టీల్ ప్లాంట్‌గా ఏపీ ప్రాజెక్ట్ రికార్డు సృష్టించనుందని తెలిపారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. లక్షలాదిమందికి పైగా నిరుద్యోగులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు కల్పించనుందని రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. ఏటా 17 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉక్కు ఉత్పత్తి లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్ ముందుకు సాగనుందని వివరిం చారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిలో ఈ ప్రాజెక్ట్ కీలక మైలురాయని ఉద్ఘాటించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కృషితో ఈ భారీ ప్రాజెక్ట్ సాకారమైందని చెప్పుకొచ్చారు. రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి ఆర్సెలార్ మిట్టల్ – నిప్పన్ స్టీల్ ఇండియా ప్లాంట్ ఇంజిన్‌గా మారనుందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.



## వైసీపీ నేత పెద్దిరెడ్డికి సుప్రీంకోర్టులో దక్కని ఊరట

ఢిల్లీ: (శ్రీచక్ర) వైసీపీ నేత పెద్దిరెడ్డికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో తన కంపెనీకి పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించాలని కోరుతూ ఆయన సతీమణి పేరిట దాఖలు చేసిన పిటిషన్‌ను, ఏపీ హైకోర్టులోనే పరిష్కరించుకోవాలని సుప్రీంకోర్టు సూచించింది.గత ప్రభుత్వ కాలంలో పి.ఎల్.ఆర్ కంపెనీ ద్వారా చేపట్టిన రోడ్డు పనులకు సంబంధించి బిల్లులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని, ఈ బిల్లులను వెంటనే చెల్లించేలా ఆదేశించాలని సుప్రీంకోర్టును పెద్దిరెడ్డి ఆశ్రయించారు. అయితే, ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు నేరుగా జోక్యం చేసుకోవడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. జస్టిస్ దీపాంకర్ దత్తా నేతృత్వంలోని ధర్మాసనం, ఈ అంశంపై ముందుగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించాలని సూచించింది. దీనిపై పెద్దిరెడ్డి తరఫు న్యాయవాదులు ఇప్పటికే ఏపీ హైకోర్టులో 12 కేసులు దాఖలు చేసినట్లు సుప్రీంకోర్టుకు వివరించారు. అయినప్పటికీ, హైకోర్టు పరిధిలోనే ఈ అంశం పరిష్కారం కావాలని ధర్మాసనం స్పష్టంచేసింది. ఈ నేపథ్యంలో, సుప్రీంకోర్టు సూచనల మేరకు పెద్దిరెడ్డి తరఫు న్యాయవాదులు తమ పిటిషన్‌ను ఉపసంహరించుకున్నారు. దీంతో ఈ కేసు ప్రస్తుతం హైకోర్టులోనే కొనసాగనుంది.



# సంపాదకీయం

## డబ్బు కడుతున్నా డేటా మాయం

రాజ్యసభ సభ్యుడు రాఘవ్ చద్దా ప్రస్తావించే ప్రతి అంశం సగటు భారతీయుడు ఆలోచనలకూ చాలా దెగ్గరగా ఉ ంటుంది. ఇప్పటి అనేక అంశాలపై రాజ్యసభలో ప్రభుత్వాన్ని నిలదీశారు. ఇక తాజాగా ఆయన రోజువారీ డేటా లిమిట్స్‌తో వచ్చే మొబైల్ రీచార్జ్ ప్లాన్లపై చర్చించారు. తాజాగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం చాలా టెలికాం సంస్థలు భారీగా డేటా ఇస్తున్నాయి వంటి రోజువారీ డేటా పరిమితులను అందిస్తున్నాయి. అయితే వినియోగదారులు పూర్తిగా డేటా ఉపయోగించకపోతే, మిగిలిన డేటా అర్ధరాత్రి తర్వాత పూర్తిగా రద్దవుతోంది. ఉదాహరణకు, 2ఉః ప్లాన్ తీసుకున్న వినియోగదారు 1.5ఉః మాత్రమే వాడితే, మిగిలిన 0.5ఉః డేటా పూర్తిగా పోతుంది. దీనికి రిఫండ్ లేదా రోల్‌ఓవర్ వంటి అవకాశం లేదని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.నేటి ఆధునిక యుగంలో మనిషికి గాలి, నీరు ఎంత అవసరమో, ఇంటర్నెట్ కూడా అంతే అవసరం. అయితే వినియోగదారులు డబ్బులు చెల్లించి కొనుగోలు చేసిన మొబైల్ డేటా, నిర్ణీత గడువులోగా వాడకపోతే వృథాగా పోతుంది. దీనిపై రాజ్యసభలో చర్చ జరిగింది. ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చద్దా ఈ అంశాన్ని పార్లమెంట్‌లో లేవనెత్తుతూ టెలికాం కంపెనీల ప్రస్తుత విధానాల్లో మార్పులు రావాలని డిమాండ్ చేశారు. వినియోగదారుల ప్రయోజనాలను కాపాడటమే లక్ష్యంగా ఆయన పలు కీలక సంస్కరణలను ప్రతిపాదించారు. ప్రస్తుతం టెలికాం రంగంలో ఉన్న అతి పెద్ద లోపాన్ని రాఘవ్ చద్దా సభ దృష్టికి తీసుకొచ్చారు. వినియోగదారులు ప్రతిరోజూ నిర్దిష్ట డేటా పరిమితి కోసం ముందుగానే డబ్బులు చెల్లిస్తున్నారు. ఉదాహరణకు ఒక వినియోగదారు రోజుకు 2జీబీ డేటా ప్లాన్ తీసుకుంటే,, అందులో కేవలం 1.5 జీడీ మాత్రమే వాడితే, మిగిలిన 0.5జీ డేటా అర్ధరాత్రి దాటగానే ఎక్స్‌పైర్ అయిపోతుంది. వినియోగదారుడు ఇప్పటికే ఆ జేటా కోసం డబ్బు చెల్లించాడు. అలాంటప్పుడు అది వృథా కావడం లేదా వెనక్కి తీసుకోవడం బాగా లేదు అని చద్దా స్పష్టం చేశారు. ఇది ఏదో అనుకోకుండా జరుగుతున్న పొరపాటు కాదని, టెలికాం కంపెనీలు కావాలనే అనుసరిస్తున్న వ్యూహాత్మక విధానమని ఆయన మండిపడ్డారు. దీని వల్ల వినియోగదారులు తాము పూర్తిగా వాడుకోలేని సామర్థ్యం కోసం పదే పదే డబ్బులు చెల్లించాల్సి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. టెలికాం వినియోగదారుల హక్కులను కాపాడేందుకు రాఘవ చద్దా ప్రధానంగా మూడు ప్రతిపాదనలు తీసుకొచ్చారు.ప్రస్తుత పద్ధతిలో మిగిలిపోయిన డేటా మరుసటి రోజుకు కలవదు. అలా కాకుండా ఒక రోజు మిగిలిపోయన డేటాను మరుసటి రోజు కోటాకు జోడించలా అన్ని టెలికాం సంస్థలు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. దీని వల్ల వినియోగదారులు తాము కొనుగోలు చేసిన ప్రతి డేటాను సద్వినియోగం చేసుకోనే వీలు ఉంటుంది. కొంతమంది వినియోగదారులు నిరంతరం తమ డేటా పూర్తిగా వాడలేపోతుంటారు. అటువంటి వారి విషంలో, నెల చివరన మిగిలిపోయిన డేటాను లెక్కించి, దాని విలువను బట్టి తదుపరి నెల రీఛార్జ్ మొత్తం తగ్గింపు ఇవ్వాలని చద్దా ప్రతిపాదించారు. ఇది వినియోగదారుల ఆర్థిక భారాన్ని తగ్గిస్తుందని అన్నారు. డేటా బదిలీ అవకాశం: డేటాను వినియోగదారుడి డిజిటల్ ఆస్తిగా భావించాలని రాఘవ్ చద్దా ఒక వినూత్న ప్రతిపాదనను ముందుకు తెచ్చారు. మనం బ్యాంకు నుంచి డబ్బులను ఇతరులకు పంపినట్టుగానే మన దగ్గర మిగిలిపోయిన డేటాను స్నేహితులకు, లేదా బంధువులకు బదిలీ చేసుకునే వెసులుబాటు ఉండాలని కోరారు. భారత్ డిజిటల్ ఇండియా దిశగా వేగంగా అడుగులు వేస్తున్న టైంలో డిజిటల్ సేవలు అందరికీ అందుబాటులో ఉ ండాలని అదే సమయంలో అవి పారదర్శకంగా ఉండాలని చద్దా పేర్కొన్నారు. మీరు ఒక వస్తువు కోసం డబ్బు చెల్లిస్తే అది మీ ఆస్తి అవుతుంది. అది వాడినా వాడకపోయినా మీకే చెందాలి. డేటా విషయంలో కూడా ఇదే సూత్రం వర్తించాలి అన్నారు. కేవలం డేటా మాయమైపోవడం వల్ల టెలికాం కంపెనీలు కోట్లాది రూపాయల లాభాలను గడిస్తున్నాయని, ఇది వినియోగదారులను వంచించడమేనని అన్నారు. ప్రభుత్వం ఈ విషయంలో జోక్యం చేసుకొని, వినియోగదారులకు అనుకూలమైన టెలికాం విధానాలను రూపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సభలో పేర్కొన్నారు. వాడని డేటాకు సర్దుబాటు:వినియోగదారులు నిరంతరం తక్కువ డేటా వాడితే, మిగిలిన డేటా విలువను తదుపరి రీచార్జ్‌లో తగ్గింపు రూపంలో ఇవ్వాలని సూచించారు.వాడని డేటాను కుటుంబ సభ్యులు లేదా స్నేహితులకు ఉండాలని పేర్కొన్నారు. డేటాను వినియోగదారుల "డిజిటల్ ఆస్తి"గా పరిగణించాలి అన్నారు

## చేనేత వస్త్రాల మార్కెటింగ్ కోసమే ఆప్కోలో విలీనం



ఎమ్మిగనూరు,మార్చి, 24( శ్రీ చక్ర): కుర్ని కార్పొరేషన్ చైర్మన్, టీడీపీ చేనేత నాయకులు చేనేత కళాకారులు తయారు చేసిన వస్త్రాలకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించడం కోసమే ఆప్కోలో విలీనం చేస్తున్నారని కేవలం ఎమ్మిగనూరులో కాకుండా రాష్ట్రంలో ఉన్న ఇలాంటి సొసైటీ లన్నింటినీ విలీనం చేస్తున్నారని దీనిపై వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారం చేయడం మంచి పద్ధతి కాదని రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్ కామార్తి మిన్నప్ప,టీడీపీ చేనేత నాయకులు మాచాని మహేష్, మాచాని శివశంకర్, బండా నరసప్ప, దామా నరసింహులు, కామర్తి మహేష్ లు పేర్కొన్నారు. వారు విలేకరుల సందేశంలో మాట్లాడుతూ వైడబ్ల్యుసిఎస్ సొసైటీపై వైసీపీ నాయకులు తప్పుదోవ పట్టించేందుకు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఎమ్మిగనూరు చేనేతలకు మేలు జరిగిందంటే పద్మశ్రీ మాచాని సోమప్ప ఆ తర్వాత మాజీ మంత్రి బీవీ. మోహన్ రెడ్డి, ప్రస్తుతం ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి హయాంలోనే అని గుర్తు చేశారు. ఆప్కో ద్వారా చేనేతలు తయారు చేసిన వస్త్రాలు దేశంలో ఎక్కడైనా అమ్మకాలు చేసుకోవచ్చని, అలాగే చేనేతలకు కూలీలు కూడా పెరుగుతాయన్నారు. వైడబ్ల్యుసిఎస్ సొసైటీ పేరు ఎక్కడ పోదని, ఆప్కో ఎమ్మిగనూరు చేనేత సొసైటీగా ఉంటుందని దీన్ని ప్రజలు గమనించాలని తెలిపారు. సొసైటీలో వేల సంఖ్యలో ఉన్న సభ్యులు వందల్లో వచ్చారని ఆ పరిస్థితి ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. ఆప్కోలో విలీనం అయితే షేర్ హోల్డర్లు పెంచి, అందరికీ పని కల్పించి సొసైటీని నిలబెట్టే విధంగా సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి పునర్జీవనం చేస్తున్నారని తెలిపారు. చేనేత సొసైటీ ఆస్తులకు,లాభాలు,నష్టాలకు ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఆప్కో కేవలం మార్కెటింగ్ మాత్రమే అని తెలిపారు. వైడబ్ల్యుసిఎస్ మైదానంలో వైసీపీ ప్రభుత్వంలో బంకులు వేస్తే కూటమి ప్రభుత్వం వచ్చాక దాన్ని తొలగించి సొసైటీని యధావిదంగా నిలబెట్టిందని గుర్తు చేశారు. పద్మశ్రీ మాచాని సోమప్ప పేరు ఎక్కడ పోదని స్పష్టం చేశారు. ప్రస్తుతం సొసైటీలో చేనేత వస్త్రాలు కాకుండా పవర్ లూమ్స్ ద్వారా కొందరు లాభాలు పడుతున్నారని విమర్శించారు. వైడబ్ల్యుసిఎస్ అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తుందన్నారు. ప్రింటింగ్ ప్రెస్ తప్పు మగ్గం గురించి తెలియని వ్యక్తి వైసీపీ నాయకులు చేనేత మల్లికార్జున అవగాహన లేకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే మాత్రం సహించేది లేదన్నారు. చేనేతలందరూ ఇది గమనించి వైసీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో చేనేత నాయకులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ లో సహకరించాలి:జిల్లా ఎన్నికల అధికారి /జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి



కర్నూలు, మార్చి 24 (శ్రీచక్ర): రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్ ల మ్యాపింగ్ ప్రక్రియలో సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి / జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి రాజకీయ ప్రతినిధులను కోరారు. మంగళవారం కలెక్టరేట్ లో ఓటర్ల మ్యాపింగ్, కొత్త ఓటర్ల నమోదు తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి /జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఓటర్ల మ్యాపింగ్ కార్యక్రమం చురుకుగా జరుగుతోందని, ఇందులో ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా ఎన్నికల అధికారి దృష్టికి తీసుకుని రావాలని కోరారు. అలాగే రాజకీయ పార్టీల ప్రతినిధులు మరియు పార్టీల బూత్ ఏజెంట్లు ఈ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తయ్యేందుకు వీలుగా సహకరించాలని కోరారు. ప్రభుత్వం తరపున బిఎల్వోలు ఇంటింటికి తిరిగి ఓటర్లను మ్యాపింగ్ చేస్తున్నారని, బూత్ లెవెల్ ఏజెంట్లు వారి పార్టీల తరపున బీఎల్ ఓ లకు సహకరించాలని పార్టీల ప్రతినిధులకు తెలియజేశారు. అర్హులైన ఓటర్లను నమోదు చేయించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతోందని కలెక్టర్ తెలిపారు.ఓటర్ ల మ్యాపింగ్, ఓటర్ల నమోదు కార్యక్రమం పై ప్రజలకు , విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీల ప్రతినిధులు జిల్లా ఎన్నికల అధికారి / జిల్లా కలెక్టర్ ను కోరారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ కార్యాలయం కాంప్లెక్స్ లో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ ల గోడౌన్ ను తనిఖీ చేశారు. ఈవీఎంల భద్రతకు సంబంధించి ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని అధికారులకు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఈవీఎం లకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లు, సీసీటీవీ పర్యవేక్షణ, డబుల్ లాక్ విధానం, ఎంట్రీ-ఎగ్జిట్ రిజిస్టర్ నిర్వహణ వంటి తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీ మరియు సమావేశంలో బహుజన సమాజ్ వాదీ పార్టీ తరపున డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ అరుణ్ కుమార్, బిజెపి పార్టీ తరపున పి.టి.సాయి ప్రదీప్, నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున బజారన్న, తెలుగుదేశం పార్టీ తరపున ఎల్.వి. ప్రసాద్, సత్రం రామకృష్ణుడు , వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ తరుపున ఎస్ ఏ షరీఫ్ , జనసేన పార్టీ తరపున తల్లా మంజునాథ్ ( డైరెక్టర్ , వాల్మీకి కార్పొరేషన్) , ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ మురళి తదితరులు పాల్గొన్నారు..

## రైతులకు వ్యవసాయం నీటి సౌలభ్యం కోసం తుంగభద్ర నదిపై మేలిగనూరు దగ్గర వరద కాలువను నిర్మించాలి,

### - కుంభలూరు దగ్గర తుంగభద్ర నదిపై ఆగిపోయిన కర్ణాటక,ఆంధ్ర రాష్ట్ర సరిహద్దుల బ్రిడ్జిని వెంటనే నిర్మించాలి,



కౌతాళం, మార్చి, 24( శ్రీ చక్ర):-కౌతాళం మండల కేంద్రంలోని రైతు సంఘం జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే.మల్లయ్య మాట్లాడుతూ మండలంలో ఈ సంవత్సరం అధిక వర్షాల వల్ల రైతులు వేసిన పంటలు పత్తి ,మిరప, వేరుశనగ, ఉల్లి ,తదితర పంటలు నేలపాలై, రైతులు పెట్టిన పెట్టు బడులు కూడా రాకపోవడంతో ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లడం ఈ సంవత్సరం పూర్తిగా పెరిగిపోవడం జరిగిందని వారు తెలిపారు.గతంలో మన మండలంలో ఎల్ఎల్సీ నీళ్ళు పుష్కలంగా రైతులకు సాగునీరు అందేది. రైతులు పిల్లాపాపలతో గ్రామాల్లో సంతోషంగా ఉండేవారు కాలానుగుణంగా వెళ్లాల్సి నీరు చివరి ఆయకట్టుకు అందక రైతులు ఆ భూముల్లో వర్షాధార మీద ఆధారపడి పంటలు పండిస్తున్నారు.కరువు వలసలు నివారణ కొరకు రైతులకు ప్రత్యామ్నాయంగా తుంగభద్ర నదిపై వరద కాలువ నిర్మిస్తే కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతం సస్యశ్యామలమవుతుందని రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ కీర్తిశేషులు సుబ్బారాయుడు గతంలో అనేకసార్లు ప్రభుత్వాలు దృష్టికి తీసుకుపోయిన ఈ ప్రభుత్వాలకు చీమకుట్టినట్లయినా లేదని వారు అన్నారు. రైతు సంఘం అనేకసార్లు ఆందోళనలు, ధర్నాలు ,పాదయాత్రలు చేసి రాజకీయ నాయకులకు, నీటిపారుదల మంత్రులకు, అధికారులకు, ముఖ్యమంత్రులకు చెప్పిన ఈ ప్రభుత్వాలకు పలుమార్లు విన్నవించిన కూడా ప్రతి ఒక్క రాజకీయ నాయకులకు చీమకుట్టినట్టు కూడా లేదని వారు తెలిపారు.ప్రస్తుతం తెలుగుదేశం మండల నాయకులు, నియోజకవర్గం ఇన్చార్జిలు, జిల్లా నాయకులు మండల ప్రజలను దృష్టిలో ఉంచుకొని వరద కాలువ నిర్మించి ఈ ప్రాంతంలో వలసలు, కరువు, : ఆత్మహత్యలు నివారించి మండల ప్రజలకు సాగునీరు అందించి కాపాడాలని ఆయన ఈ సందర్భంగా నాయకులకు, అధికారులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి బి.ఈరన్న రైతు సంఘం మండల నాయకులు హనుమంతు, నారాయణ, కేశవ స్వామి, నరసప్ప, రామలింగా ,వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి జిల్లా ఉపాధ్యక్షున్ని మర్యాదపూర్వకంగా కలిసిన ముస్లిం నాయకులు,




ఎమ్మిగనూరు,మార్చి,24 (శ్రీ చక్ర): ఎమ్మిగనూరు పట్టణంలోని హెచ్.బి.యస్. కాలనీలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉ పాధ్యక్షులు కె.ఆర్. మురహరి రెడ్డి గారి కార్యాలయంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గోనెగండ్ల మండల ఐటి విభాగ అధ్యక్షులు గంజహల్లి ముల్ల రఫీక్ ,మరియు నరసింహ ఆచారి, పూర్ణ నాయుడు తదితరులు కలిసి కె.ఆర్. మురహరి రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలుసుకొని సన్మానించి, రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసి మిఠాయిలు తినిపించారు.ఈ సందర్భంగా కె.ఆర్. మురహరి రెడ్డి మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం మానవ జీవితానికి మార్గదర్శకమైన విలువలను అందించే గొప్ప కాలమని అన్నారు. ఉపవాస దీక్ష ద్వారా మనస్సు, మనోభావాలు పవిత్రం అవుతాయని, దానం, సేవా భావం ద్వారా సమాజంలో పరస్పర ప్రేమాభిమానాలు పెరుగుతాయని తెలిపారు.మత భేదాలు లేకుండా ప్రతి ఒక్కరూ పరస్పర గౌరవంతో, సౌహార్దంతో జీవించాల్సిన అవసరం ఉందని, రంజాన్ పండుగ మనందరికీ ఐక్యత, శాంతి మరియు సోదరభావానికి ప్రతీకగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కిరణ్, ఎమ్మిగనూరు నియోజకవర్గం సోషల్ మీడియా అధ్యక్షులు నాయక్, ఎండి షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు నాణ్యమైన నీరు అందించడమే ప్రభుత్వ రాజ్య జల్ ఉత్సవ్ లక్ష్యం



వరదయ్యపాలెం, మార్చి 24(శ్రీచక్ర )ప్రజలకు స్వచ్ఛమైన మరియు నాణ్యమైన తాగునీరు అందించడాన్ని లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం నిర్వహిస్తున్న రాజ్య జల్ ఉత్సవ్ కార్యక్రమం ప్రాముఖ్యతను అధికారులు వివరించారు. ఈ కార్యక్రమం భాగంగా మండలం స్థాయి ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.గ్రామీణ ప్రాంతాల్లో నీటి సరఫరా వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేయడం, నీటి నాణ్యతను కాపాడడం, సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై అవగాహన కల్పించడం ఈ శిక్షణ ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ విజయమ్మ, డిప్యూటీ ఎంపీడీఓ (జి ఎస్ డబ్ల్యూ)బసిరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నీలిమ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొని, తాగునీటి సరఫరా వ్యవస్థలో తలెత్తే సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై,చర్చించారు.అధికారులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రజలకు నిరంతరంగా నాణ్యమైన తాగునీరు అందించ డంలో ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచిం చారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా ఇంజనీరింగ్ సిబ్బంది పనితీరు లో మరింత మెరుగుదల వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## శ్రీ విద్యా గణపతి దేవస్థానంలో జీవ ధ్వజ స్తంభ ప్రతిష్ట మహా కుంభాభిషేక మహోత్సవాలు

కోట-మార్చి 24 (శ్రీ చక్ర): కోట మండలం విద్యానగర్ లోని శ్రీ విద్యా గణపతి ఆలయంలో మంగళవారం జీవ ధ్వజస్తంభ ప్రతిష్ట మహా కుంభాభిషేక మహోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగాయి. విగ్నేశ్వర పూజ దైవ శుద్ధి మహా పుణ్యా వచనం,పంచ గవ్య ప్రాచన,రక్షా నిధి,దీక్ష స్వీకరణ, అఖండ స్థాపనతో ఈ పూజా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. స్వామివారిని వివిధ పుష్పాలంకరణలతో వీధి వీధి నడుమ ధ్వజస్తంభాన్ని ఊరేగింపు, బాణసంచాలతో ఘనంగా గ్రామోత్సవం జరిపారు.ఈ కార్యక్రమంలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని ధ్వజస్తంభ గ్రామోత్సవంలో స్వామివారిని దర్శించుకున్నారు.





## భర్తను అతికిరాతకంగా హత్య చేసిన భార్య, ప్రియుడు

ఎమ్మిగనూరు, మార్చి, 24(శ్రీ చక్ర):-ఎమ్మిగనూరు మండలంలోని వివాహేతర సంబంధం కోసం భార్య ఆమె ప్రియుడు భర్తను అత్యంత కిరాతంగా హత్య చేశారు. భార్య పద్మ ఆమె ప్రియుడు వంశీతో కలిసి ఈ దారుణానికి పాల్పడ్డారు.భర్త ఏసుబాబు ఊరఫ్ (నరేంద్ర), ను భార్య ఆమె ప్రియుడు వంశీతో కలిసి ఇద్దరూ ఈ దారుణానికి ఒడిగట్టారు.భర్త ఏసుబాబు ఓరాఫ్ (నరేంద్ర)ను ఇంట్లో హతమార్చిన అనంతరం కలుగొట్ల గ్రామపంచాయతీ శివారులోని ఓ నిర్మానుష ప్రదేశంలో పెట్రోల్ పోసి తగలబెట్టారు. సగం కాలిపోయిన స్థితిలో ఉన్న మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు ఎమ్మిగనూరు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు క్లూస్ టీం సహాయంతో నిందితులను గుర్తించి వెంటనే అరెస్టు చేశారు. ఇంకా పూర్తి సమాచారాన్ని పోలీసులు త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు.



శ్రీచక్ర

బుధవారం మార్చి 25 2026

## ఎలక్టర్ల మ్యాపింగ్ ప్రక్రియలో పురోగతి తీసుకొని రావాలి:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి




కర్నూలు, మార్చి 24 (శ్రీచక్ర): ఎలక్టర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఈఆర్ఓ, ఏఈఆర్ఓ లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుండి ఎలక్టర్ల మ్యాపింగ్ ప్రక్రియ అంశం పై ఈఆర్ఓ, ఏఈఆర్ఓ లతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్టర్ల మ్యాపింగ్ ప్రక్రియ ఆదోని, పాణ్యం, కర్నూలు నియోజకవర్గాల్లో నెమ్మదిగా సాగుతోందని, వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. సంబంధిత నియోజకవర్గాల తహసిల్దార్ లు, బిఎల్ఓ లతో సమావేశం నిర్వహించుకుని మ్యాపింగ్ ప్రక్రియలో పురోగతి తీసుకొని రావాలని కలెక్టర్ తహసిల్దార్ లను ఆదేశించారు. ఆలూరు, కోడుమూరు లాంటి నియోజకవర్గాలు మ్యాపింగ్ ప్రక్రియలో పురోగతి బాగా తీసుకొని వచ్చారని, మిగిలిన నియోజకవర్గాల్లో కూడా అదే విధంగా పురోగతి తీసుకురావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అదే విధంగా క్లెయిమ్స్, డెమోగ్రాఫిక్ కరెక్షన్ కి సంబంధించిన వాటిని త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, ఆదోని ఇంచార్జి సబ్ కలెక్టర్ అజయ్ కుమార్, తహసిల్దార్ లు తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో ఎందుకంత నిర్లక్ష్యం..?

**నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అసహనం**

**రహదారుల విస్తరణల్లో జాప్యం తగదు**

**సి డ డి వేస్ట్ మేనేజ్మెంట్ పటిష్టం చేయాలి**

**కోర్టు కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి**





కర్నూలు, మార్చి 24 (శ్రీచక్ర): విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించడం సహించబోమని, రహదారుల విస్తరణ పనుల్లో ఆశించిన పురోగతి కనబడటం లేదని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అసహనం వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పట్టణ ప్రణాళిక విభాగ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రహదారుల విస్తరణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నప్పటికీ, ఆ పనుల్లో నిర్లక్ష్యం కనిపించడం ఆందోళనకరమన్నారు. సదరు విధుల్లో నిమగ్నమైన సిబ్బందికి ఇతర పనుల నుంచి మినహాయింపులు ఇచ్చినా, పురోగతి ఆశించిన స్థాయిలో లేకపోవడం సరికాదన్నారు. కిడ్స్ వరల్డ్ నుంచి బుధవారపేట బ్రిడ్జి వరకు అలాగే దామోదరం సంజీవయ్య కూడలి నుంచి ఎస్ఎస్ గార్డెన్స్ వరకు రహదారుల విస్తరణలకు సంబంధించి టిడిఆర్‌ల జారీని వేగవంతం చేయాలని ఆదేశించారు. న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల్లో కౌంటర్లు దాఖలు చేయడం, రిట్ పిటిషన్లపై చర్యలు తీసుకోవడం, కోర్టు తీర్పులను అమలు చేయడం వంటి అంశాల్లో జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. సి డ డి వేస్ట్ మేనేజ్మెంట్ విధానాన్ని క్షేత్రస్థాయిలో కచ్చితంగా అమలు చేయాలని, భవన కూల్చివేతదారులకు ముందస్తు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ గడువు సమీపిస్తున్న నేపథ్యంలో, గడువు అనంతరం అనధికార లేఔట్లపై తీసుకునే చర్యలను స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో ఇంచార్జ్ సిటి ప్లానర్ వై.వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లు, ప్లానింగ్ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 31 నాటికి విద్యుత్ స్తంభాల ఏర్పాటు పూర్తి చేయాలి:జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి






నంద్యాల, మార్చి 24 (శ్రీచక్ర): ఆర్డీఎస్ఎస్ (ఆర్డీఎస్) పథకం కింద వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేయాల్సిన విద్యుత్ స్తంభాల పనులను సంబంధిత శాఖలు సమన్వయంతో వేగవంతంగా పూర్తి చేసి, మార్చి 31వ తేదీ నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఆర్డీఎస్ఎస్ పథకం అమలు, విద్యుత్ స్తంభాల ఏర్పాటుపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, శ్రీశైలం సబ్ డీఎఫ్ఓ బబితా కుమారి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ తోగట ప్రియాంక, విద్యుత్ శాఖ ఎస్ఈ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో త్రీ–ఫేజ్ విద్యుత్ సరఫరా అందిస్తూ నాణ్యమైన విద్యుత్‌ను వినియోగదారులకు అందించడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఆర్డీఎస్ఎస్ పథకం ద్వారా విద్యుత్ ట్రిప్పులు తగ్గించి, లో వోల్టేజ్ సమస్యలను నివారిస్తూ స్థిరమైన విద్యుత్ సరఫరాను అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఆర్ డ బీ రహదారులకు సంబంధించిన 7 ప్రదేశాల్లో ఇరువైపుల విద్యుత్ స్తంభాల ఏర్పాటు జరుగుతున్న నేపథ్యంలో ఎటువంటి అంతరాయాలు లేకుండా సంబంధిత శాఖలు, రెవెన్యూ సిబ్బంది పరస్పర సమన్వయంతో పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. నేషనల్ హైవే పరిధిలోని 11 ప్రదేశాల్లో పెండింగ్‌లో ఉన్న పనులను సంబంధిత అధికారులు సంయుక్తంగా పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అటవీ శాఖ పరిధిలోని 4 ప్రదేశాల్లో పెండింగ్ పనులపై సంబంధిత అధికారులతో చర్చించి వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే గాలేరు–నగరి సుజల స్రవంతి ప్రాజెక్టు పరిసరాల్లో ఏర్పాటు చేసిన 15 విద్యుత్ స్తంభాల పనులను కూడా సంబంధిత శాఖలతో కలిసి పరిశీలించి పూర్తి చేయాలని ఆదేశించారు. టోల్ గేట్ల పరిసరాల్లో అధిక సాంద్రతతో ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాల వల్ల పంటల దిగుబడిపై ప్రభావం పడుతోందని రైతుల నుంచి పీజీఆర్ఎస్‌లో వినతులు వస్తున్న నేపథ్యంలో, ఆ సమస్యలను గమనించి తగిన పరిష్కార చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ సూచించారు.

## కలెక్టర్ నిధులతో ఆర్‌ఓ వాటర్ ప్లాంట్ ప్రారంభం:జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా





నంద్యాల, మార్చి 24 (శ్రీచక్ర): లారీ డ్రైవర్లకు శుద్ధమైన తాగునీరు అందుబాటులో ఉండేలా జిల్లా పరిపాలన ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యుల విజ్ఞప్తి మేరకు, నంద్యాల పట్టణంలోని విజయ పాల డైరీ సమీపంలో రూ. 2.40 లక్షల వ్యయంతో, గంటకు 1000 లీటర్ల (ఒఖఊ) సామర్థ్యం గల ఆధునిక ఆర్‌ఓ (ఖీూ) వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి మంగళవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గత జనవరి 31న లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 37వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నప్పుడు డ్రైవర్లు శుద్ధమైన తాగునీటి అవసరాన్ని తన దృష్టికి తీసుకువచ్చారని గుర్తుచేశారు. వారి అవసరాన్ని ప్రాధాన్యంగా తీసుకుని తక్షణమే ఆర్‌ఓ ప్లాంట్ మంజూరు చేసి, నిర్ణీత గడువులో పూర్తి చేయించడం జరిగిందన్నారు. ఈ ఆర్‌ఓ ప్లాంట్ ద్వారా లారీ, ఆటో డ్రైవర్లకు మాత్రమే కాకుండా సమీప ప్రాంత ప్రజలకు కూడా శుద్ధమైన తాగునీరు అందుబాటులోకి వస్తుందని కలెక్టర్ తెలిపారు. స్వచ్ఛమైన నీటి వినియోగం వల్ల నీటి ద్వారా వ్యాపించే వ్యాధులను గణనీయంగా తగ్గించవచ్చని, ప్రజల ఆరోగ్య రక్షణలో ఈ ప్లాంట్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ప్లాంట్‌లో అధునాతన ఫిల్ట్రేషన్ సాంకేతికత, సమృద్ధిగా నిల్వ ట్యాంకులు, సురక్షిత పంపిణీ వ్యవస్థలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పనులను వేగవంతంగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువచ్చిన ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను కలెక్టర్ అభినందించారు. భవిష్యత్తులో కూడా ప్లాంట్ నిర్వహణలో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆర్‌ఓ ప్లాంట్ ప్రారంభంతో లారీ మరియు ఆటో డ్రైవర్లు హర్షం వ్యక్తం చేశారు. తమ విజ్ఞప్తిని గౌరవించి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన జిల్లా కలెక్టర్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ శ్రీనివాసులు, లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేర నియంత్రణలో రాజీ పడవద్దు

**నేర నియంత్రణే లక్ష్యంగా పోలీసులు సమర్థవంతంగా పనిచేయాలి:కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్**










కర్నూలు, మార్చి 24 (శ్రీచక్ర): నేర నియంత్రణలో రాజీ పడకుండా నేర నివారణే ప్రథమ లక్ష్యంగా పని చేయాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ పోలీసు అధికారులకు ఆదేశించారు. ఈ సంధర్భంగా మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలతో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ పోలీసు అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో నేర నియంత్రణను కట్టుదిట్టం చేయాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ ల పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రజల ఫిర్యాదులను సమగ్రంగా పరిశీలించి ప్రాధాన్యత కేసులను 7 రోజుల్లో పరిష్కరించాలన్నారు. రాత్రి గస్తీ లు , విజిబుల్ పోలీసింగ్‌ను బలోపేతం చేయాలన్నారు. రౌడీ షీటర్ల పై నిఘా ఉంచాలన్నారు. మొబైల్ రికవరీ, రోడ్డు ప్రమాదాల నివారణ, మహిళల భద్రతపై ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. మార్చి 28 నుంచి క్రికెట్ బెట్టింగ్ పై నిఘా ఉంచాలన్నారు. డ్రోన్ కెమెరాలతో పెట్రోలింగ్ ముమ్మరం చేయాలన్నారు. పెండింగ్ కేసుల దర్యాప్తులను పకడ్బందీగా చేయించాలన్నారు. గత నెలలో వివిధ కేసులలో ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులు, సిబ్బందికి ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేసిఅభినందించారు.ఈనేరసమీక్షసమావేశంలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావుడిఎస్పీలు వెంకట్రామయ్య, ఉపేంద్రబాబు, భార్గవి , సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## కోలాహలంగా జిల్లా న్యాయవాదుల సంఘం నామినేషన్ల పర్వం






కర్నూలు లీగల్, మార్చి 24(శ్రీ చక్ర ): ఈనెల 30వ తేదిన జరిగే కర్నూలు జిల్లా న్యాయవాదుల సంఘం ఎన్నికల్లో పోటీ చేసే న్యాయవాద అభ్యర్థుల నామినేషన్ల పర్వం కోలాహలంగా జరిగింది. మంగళవారం స్థానిక జిల్లా కోర్టు ఆవరణలోని జిల్లా న్యాయవాదుల సంఘం కార్యాలయంలో జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికల అధికారి సీనియరు న్యాయవాది ప్రభాకర్ రెడ్డి పోటీ అభ్యర్థుల నుండి నామినేషన్లను స్వీకరించారు. కర్నూలు జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్ష పదవికి సీనియరు న్యాయవాదులు బి.మురళి మోహన్, బి.చంద్రుడులు, ఉపాధ్యక్ష పదవికి న్యాయవాదులు బి.మద్దిలేటి, జే.రసూల్ ఖాన్ లు, జనరల్ సెక్రెటరీకి న్యాయవాదులు జి.నాగమణి, టి.మహేశ్వర రెడ్డి, కే.నాగరాజు, వై. సోమశేఖర్, ఎం.వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రెటరీకి న్యాయవాదులు ఈ.ఆర్. సాయి ప్రదీప్, ఎస్.జహంగీర్ బాషలు, సాంస్కృతిక, క్రీడాల శాఖ కార్యదర్శికి న్యాయవాదులు బెస్త సుధాకర్, బంగి సుధీర్, కె.ప్రభాకర్, ఇ. సురేంద్ర గౌడులు, కోశాధికారికి మహిళా న్యాయవాది సుమన, గ్రంథాలయ కార్యదర్శికి ఎండి.మహేష్ కుమార్, మహిళా ప్రతినిధికి మహిళా న్యాయవాది ఆర్.కరుణ జ్యోతి నామినేషన్లు వేశారు. ముగ్గురు ఏకగ్రీవం:– కోశాధికారిగా మహిళా న్యాయవాది సుమన, గ్రంథాలయ కార్యదర్శిగా ఎండి.మహేష్ కుమార్, మహిళా ప్రతినిధిగా ఆర్.కరుణ జ్యోతిలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రభాకర్ తెలిపారు.

## రోళ్ళపాడులో ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు



మిడుతూరు, మార్చి 24 (శ్రీచక్ర): శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ ఆధ్వర్యంలో మిడుతూరు మండలం, రోళ్ళపాడు గ్రామంలోని శ్రీరామాలయం నందు ధార్మిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు ధర్మప్రచారకులు కె. సిద్దారెడ్డి శ్రీరామపట్టాభిషేకంపై ఉపన్యసించారు. తదనంతరం స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలను నిర్వహించారు. తితిదే ఇలాంటి కార్యక్రమాలను మారుమూల గ్రామాలలో కూడా ఏర్పాటు చేయడం అభినందనీయమని సర్పంచ్ పేరెడ్డి వేంకట రామిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమాలు మంగళవారం నుండి శనివారం వరకు ప్రతిరోజు ఉపన్యాసం, స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు, శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తితిదే హిందూ ధర్మప్రచార పరిషత్ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. మాజీ సర్పంచ్ నాగారెడ్డి రామస్వామి రెడ్డి, ధర్మప్రచారకులు బొంతు రామ్మోహన్, ధర్మప్రచార మండలి సభ్యులు అంబటి శివశంకర రెడ్డి, విశ్వహిందూ పరిషత్ నాయకులు ఎన్.చిన్న నారాయణ, అర్చకులు టి.మనోహర్ శర్మ, ఇ. వెంకటేశ్వర్లు గౌడు, ఇ. నారాయణ గౌడు, యోగి ఎల్లయ్యతో పాటు భజన మండలి సభ్యులు, స్థానిక భక్తులు పాల్గొన్నారు.



## నీటి నాణ్యత టెస్టింగ్ పై శిక్షణ..,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ అధికారులకు సూచనలు,సలహాలను అందజేస్తున్న ఆర్డబ్ల్యూఎస్ డీఈ నందకుమార్,ఎంపీడీవో దిలీప్ కుమార్,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అరవింద్..,



కోట : మార్చి 24 (శ్రీ చక్ర)కోట మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్, పంచాయితీ అభివృద్ధి అధికారులకు నీటి నాణ్యత టెస్టింగ్ పై స్థానిక ఎంపీడీవో దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ ట్రైనింగ్ అనంతరం వారి వారి గ్రామాల్లో ఉన్న త్రాగునిటీ స్కీములు,చేతి పంపులలో నీటి నాణ్యత ఏ విధంగా ఉన్నదో టెస్ట్ చేసి పరిశీలించాలని సంబంధిత అధికారులు మెయింటెన్ చేయాలని తెలిపారు.అదేవిధంగా ఎక్కడ ఎటువంటి కలుషితం కాకుండా వాటర్ పైప్ లైన్ లీకేజీలను అరికట్టాలని ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు, పంచాయితీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమంలో తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ డీఈ నందకుమార్, ఎంపీడీవో దిలీప్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అరవింద్ లు మాట్లాడుతూ మనిషి మనుగడకు ఆరోగ్యంగా జీవించేందుకు కావలసిన కనీస అవసరాల్లో సురక్షిత త్రాగునీరు ప్రధానమైనదని,ప్రస్తుతం ప్రభుత్వాలు ప్రజలకు అందించాల్సిన ప్రాథమిక అవసరాలలోనూ మొదటిది త్రాగునీరే కాబట్టి అలాంటి పరిశుభ్రమైన తాగునీటి సరఫరా చేసే విధానంలో సురక్షితంగా ఉందా లేదా హానికర పదార్థాలు కలిసి ఉన్నాయా అనే కోణంలో పలు రకాల త్రాగునీటి పరీక్షలు నిర్వహించబడి నాణ్యతమైన త్రాగునీటిని అందించే విధంగా ప్రతి ఒక్కరు చర్యలు తీసుకోవాలన్నారు.ప్రతి పంచాయతీల్లో త్రాగునీటి సరఫరా విధానంలో ఎలాంటి లోపాలు లేకుండా ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని పలు సూచనలు,సలహాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ డీఈ నందకుమార్, ఎంపీడీవో దిలీప్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అరవింద్, టెక్నికల్ సిబ్బంది,ఆర్డబ్ల్యూఎస్ ల్యాబ్ సిబ్బంది,పంచాయితీ అధికారులు,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యానగర్ లో ట్రాఫిక్ సమస్యలు తీరేనా...!



కోట : కోట మండలం విద్యానగర్ గాంధీబొమ్మ వద్ద రోజు రోజుకు ట్రాఫిక్ సమస్యలు అధికమవుతున్నాయి.ఈ మేరకు మంగళవారం విద్యానగర్ లో రోడ్డుపై వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ సమస్యగా తయారైంది.ఈ ట్రాఫిక్ సమస్యలు ఉదయం 8 గంటలు నుండి 9 గంటల వరకు సాయంత్రం 5 గంటలు నుండి 7 గంటలు వరకు ఉంటుందని ప్రయాణికులు చెప్తున్నారు. ఈ ట్రాఫిక్ సమస్య వల్ల ఉదయం పలువురు ఉద్యోగస్తులు విధులకు, వెళ్ళేవారికి,అదేవిధంగా విద్యార్థులుకు,స్కూల్ బస్సులకు అంతరాయం కలిగిస్తున్నాయని పలువురు వాపోతున్నారు.ఈ ట్రాఫిక్ సమస్యలుకు ప్రధాన కారణం టిఫిన్ అంగళ్ల,పండ్లు దుకాణాలు,కూరగాయలు,ప్రొవిజన్ షాప్ లు రోడ్డు ప్రక్కనే వాహనాలు నిలిపివేయడం అని తెలుస్తుంది.ఈ విధంగా రోడ్డు పై వాహనాలు నిలిపివేయడంతో వాహనాలు రద్దీ అయ్యి ట్రాఫిక్ సమస్యలు తలెత్తున్నాయి.సందింట్లో సడేమియా అంటూ కొంతమంది ఆర్ అండ్ బి రోడ్డు ను సైతం అక్రమంగా ఆక్రమించుకుని దుకాణాల నిర్మాణం చేపడుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారుల స్పందించి ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు

## ప్రజాదర్బార్ వినతులు సకాలంలో పరిష్కారం! వినతులు స్వీకరించిన మంత్రి వాసంశెట్టి సుభాష్

రామచంద్రపురం, మార్చి 24( శ్రీచక్ర)ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రామచంద్రపురం క్యాంపు కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజలనుంచి వినతులు స్వీకరించారు.నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను నేరుగా మంత్రికి తెలియజేశారు. ఇళ్ల స్థలాలు, వృద్ధాప్య పింఛన్లు, దివ్యాంగ పింఛన్లు, కొత్త రేషన్ కార్డులు కోరుతూ మొత్తం 168 అర్జీలు అందాయని మంగళవారం మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. ప్రతి వినతిపత్రాన్ని శ్రద్ధగా స్వీకరించిన మంత్రి, సమస్యలను అర్థం చేసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల సమస్యలపై పరిష్కారం దిశగా వేగంగా ముందుకు సాగాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండటం తన ప్రాథమిక బాధ్యత అని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతానని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని, ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు.ప్రజలతో మమేకమై వారి సమస్యలను దగ్గరగా తెలుసుకోవడం ద్వారా సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని మంత్రి సుభాష్ పేర్కొన్నారు. ప్రజా దర్బార్ కార్యక్రమం ప్రజలకు నమ్మకాన్ని కలిగించే వేదికగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంతరాయ్, కూటమి పార్టీ నాయకులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.




## గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. మండలంలో సర్పంచ్లు లకు సన్మానం.కాజులూరు ఎంపీడీవో రాంబాబు.






కాజులూరు, మార్చి 24( శ్రీచక్ర) విద్య వైద్య సాంకేతిక రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే మౌలిక వసతులు కల్పనలో ప్రతి ఒక్కరు తమవంతు కృషి చేయాలని కాజులూరు ఎంపీడీవో జె. రాంబాబు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారంగ్రామ పంచాయతీల డెవలప్మెంట్ ప్లాన్ ప్రత్యేక శిక్షణా కార్యక్రమం కాజులూరు మండల పరిషత్ కార్యాలయం మీటింగ్ హాల్ నందు నిర్వహించారు మండల అభివృద్ధి అధికారి జె. రాంబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షురాలు మాత భారతి, జెడ్.పి.టి.సి వనుం వెంకట సుబ్బారావు, మండల స్థాయి ఎంపిటీసీ సభ్యులు, సర్పంచ్ లు, మండల స్థాయి అధికారులు, పంచాయతి కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్ లు, వెలుగు సిబ్బంది తో మండల పరిధిలో గల గ్రామాలపై అభివృద్ధిపై తదితర అంశాలు చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాంబాబు మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి విద్య, వైద్యం, సాంకేతిక రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే ముఖ్యంగా గ్రామాల్లో మౌళిక వసతులు కల్పించాలని వీటికోసం ప్రతి ఒక్కరు తమవంతు కృషి చేయాలని అన్నారు . అనంతరం గ్రామపంచాయతి సర్పంచ్ లకు త్వరలో పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో మండల పరిధిలో గల సర్పంచులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు . దీంతో ఆయా అధికారుల సమక్షంలో గత ఐదు సంవత్సరాల పాటు తమ పదవి కాలంలో సహకరించిన అధికారులకు ప్రజలకు, ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## విద్యుత్ షాక్ తో యువకుడు మృతి మరో ఇద్దరికి గాయాలు



రామచంద్రపురం, మార్చి 24 (శ్రీచక్ర)రామచంద్రపురం మండలం పెద్ద తాళ్లపాలెం రోడ్డు వద్ద విద్యుత్ వైర్లు పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ కారణంగా ఒక యువకుడు మృతి చెందగా మరో ఇద్దరు గాయాలు పాలై ప్రాణాపాయం నుండి బయటపడ్డారు. మృతుడు దాసరి సూర్యప్రకాష్ (21) కృష్ణాజిల్లా నుంచి పొట్టకూటి కోసం వచ్చిన విద్యుత్ కార్మికు డుగా గుర్తించారు. విద్యుత్ వైర్లపై పడిపోవడంతో విద్యుత్ షాక్ తో మృతుడు సూర్యప్రకాష్ ప్రాణాలు కోల్పోయాడు .దీంతో స్థానికులు గమనించి ఎవరికి తోచిన విధంగా వాళ్ళు వారు శతవిధాల ప్రయత్నించి నాప్పటికీ ప్రాణాలు కాపాడలేకపోయారు. గాయాల పాలైన ఒకరు విద్యుత్ స్తంభం నుండే దూకు వేయడంతో ప్రమాదం నుండి తప్పించుకోగలిగాడు.హుటాహుటిన క్షతగాత్రులను రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు.అయితే ఇక్కడ జరిగిన ప్రమాదం మెయిన్ ఆఫ్ చేసి పనిచేస్తున్నప్పటికీ విద్యుత్ ఎలా ప్రవహించింది అనేది ప్రశ్నార్థంగానే మిగిలింది.ప్రమాదం వార్త తెలిసిన వెంటనే రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి శుభాష్ తండ్రి సత్యం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వచ్చి పరిస్థితిని సమక్షించి గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఇది ఇలా ఉండగా మృతుడు , బాధితుల కుటుంబాలకు సమాచారం అందించారు. ప్రమాద వార్త తెలిసిన వెంటనే దాక్షారామం రామచంద్రపురం ఎస్ఐలు సంఘటన స్థలం కి చేరుకుని పరిస్థితి సమీక్షించారు.

## గేట్-2026లో ఆల్ ఇండియా 13 వ ర్యాంక్ సాధన మార్కాపురం యువకుడి ఫణీంద్రఘన విజయం



మార్కాపురం మార్చి 24 (శ్రీ చక్ర)మార్కాపురం :ప్రతిభకు గ్రామీణ ప్రాంతం అడ్డంకి కాదని మరోసారి నిరూపిస్తూ మార్కాపురం పట్టణానికి చెందిన యువకుడు ఇమ్మడి ఫణీంద్ర కుమార్ గేట్?2026 పరీక్షలో ఆల్ ఇండియా స్థాయిలో 13వ ర్యాంక్ సాధించి.విశేష.ప్రతిభ.కనబరిచాడు. ఈ అరుదైన విజయంతో కుటుంబ సభ్యులతో పాటు పట్టణ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.సాధారణ కుటుంబంలో జన్మించిన ఫణీంద్ర కుమార్ తండ్రి ఇమ్మడి రామ సుబ్బారావు గొట్టిపడియలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్గా విధులు నిర్వహిస్తున్నారు. తల్లి గృహిణిగా ఉంటూ చిన్ననాటి నుంచే చదువుపై ఆసక్తి పెంపొందించారు. విద్యలో ప్రతి దశలోనూ మెరుగైన ఫలితాలు సాధిస్తూ ముందుకు సాగిన ఫణీంద్ర ప్రస్తుతం ఆంధ్ర యూనివర్సిటీలో మెటలర్జికల్ ఇంజినీరింగ్ పూర్తి చేశారు.ఇంజినీరింగ్ పూర్తి చేసిన అనంతరం జెఎస్డబ్ల్యూ సంస్థలో ఉద్యోగం చేపట్టిన ఆయన, ఉన్నత లక్ష్యాల సాధన కోసం ఆ ఉద్యోగాన్ని వదిలి గేట్ పరీక్షకు సిద్ధమయ్యారు. క్రమశిక్షణతో చదువుతూ, ప్రతిరోజూ సమయపాలన పాటిస్తూ, గత ప్రశ్నపత్రాలను విశ్లేషిస్తూ బలహీన అంశాలను మెరుగుపరుచుకుని ఈ ఘన విజయం సాధించారు.ఈ సందర్భంగా ఫణీంద్ర కుమార్ మాట్లాడుతూ, "నిరంతర శ్రమ, సరైన ప్రణాళిక ఉంటే ఎవరైనా పెద్ద లక్ష్యాలను సాధించగలరు" అని తెలిపారు. తన విజయానికి తల్లిదండ్రులు, గురువుల ప్రోత్సాహమే ప్రధాన కారణమని పేర్కొన్నారు

## కష్ట కాలంలో పార్టీకి అండగా ఉండే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా అన్నా డబ్బు సంపాదించడం కోసం రాజకీయాల్లోకి రాలేదు ప్రజాసేవకై రాజకీయంలోకి

అన్నామార్కాపురం మార్చి 24 ( శ్రీ చక్ర)మార్కాపురం జిల్లా గిద్దలూరు మాజీ ఎమ్మెల్యేడ మార్కాపురం నియోజకవర్గం వైయస్సార్సీపి నియోజకవర్గ ఇన్చార్జ్ అన్న రాంబాబు గారు మాట్లాడుతూ కష్టకాలంలో పార్టీకి అండగా ఉండే ప్రతి కార్యకర్తకు నేను అండగా ఉంటా పార్టీ అధికారం లేనప్పుడు పార్టీ కి విశ్వాసంగా ఉండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి విశ్వేశ కృషి చేసే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని మన పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అండగా ఉన్న ప్రతి కార్యకర్తను గుర్తించి తగిన న్యాయం చేస్తానని సోషల్ మీడియా ద్వారా తెలిపారు. పార్టీకి అండగా ఉన్న ఒక్క ఓటు కలిగి ఉన్న కార్యకర్తను కూడా మరువమని తెలిపారు. మార్కాపురం నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చాలా బలంగా ఉన్నారని తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినాయకుడు మన ప్రియతమ నేత వైయస్ జగన్మోహన్ రెడ్డి కి అభిమానించే ప్రతి కార్యకర్త నాకు చాలా ముఖ్యమని అలాంటి కార్యకర్తకు సమస్య వచ్చినప్పుడు ఎంతవరకైనా పోరాడుతామని తెలిపారు. మార్కాపురం నియోజకవర్గంలో ప్రతి వైయస్సార్ పార్టీ కార్యకర్త చేసే పని నియమానిబద్ధత ఉండాలని అధికార పార్టీని ఎవరు భయపడాల్సిన అవసరం లేదని సూచించారు. మనము అధికారంలో వచ్చిన తరువాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తలకు అత్యధిక గౌరవం ఉంటుందని సూచించారు. నియోజకవర్గంలో పార్టీకి సంబంధించిన ఏ కార్యక్రమమూ జరిగిన స్వచ్ఛందంగా తమ సొంత ఖర్చులతో కార్యక్రమాలకు హాజరయే ప్రతి కార్యకర్తను గుర్తుపెటుకుంటున్నానని, ఆ విషయంలో సందేహ పడాల్సిన అవసరం లేదని తెలిపారు. మార్కాపురం నియోజకవర్గంలో కార్యకర్తలే నాకు బలం బలగం అని పార్టీకి పట్టుకొమ్మలాంటి వారని ఎప్పుడు వారికి పార్టీ అండగా ఉంటుంది వారి సేవ నా కర్తవ్యం అని సోషల్ మీడియా ద్వారా తెలిపారు.మార్కాపురం టౌన్ సోషల్ మీడియా అధ్యక్షులు షేక్ మొహమ్మద్ రఫీ



## రామచంద్రపురం ఏరియా ఆసుపత్రి నందు మెడికల్ విద్యార్థులతో ర్యాలీ. టిబి వ్యాధి పై అవగాహన జాగ్రత్తలు




రామచంద్రపురం, మార్చి 24( శ్రీచక్ర)ప్రపంచ టి .బి దినోత్సవ సందర్భంగా రామచంద్రపురం ఏరియా ఏరియా హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా:ప్రవీణ్ , ఆర్ ఎం ఓ డా: చక్రధర్ ,పి.పి యూనిట్ సంయుక్త ఆధ్వర్యంలో మెడికల్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ర్యాలీలో టీబి ఎలా వస్తుంది , ఎలా రాదు ,వస్తే ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలి, తదితర అంశాలపై జాగ్రత్తలు, అవగాహన,స్లొగన్స్ తో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ లో పి పి యూనిట్ హెచ్. వి. బేబీ రాణి , మెడికల్ నర్సింగ్ సూపరింటెండెంట్ జయప్రద , హెడ్ నర్స్ లీలాసఖిన ,సుఖ వ్యాధుల కౌన్సి లర్ నాగు, హెచ్ ఐ వి డిపార్ట్మెంట్ కౌన్సిలర్ శిరీష్ , అంజలి , హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## లైంగిక వేధింపులపై చట్టపరమైన అంశాలుపై శిక్షణ




రామచంద్రపురం, మార్చి 24( శ్రీచక్ర)రామచంద్రపురం పట్టణంలో స్త్రీ శక్తి భవన్ నందు రామచంద్రపురం మండలస్థాయి మహిళ పోలీసులకు, అంగన్వాడి టీచర్లు ,ఏఎన్ఎంలకు పిల్లల పై జరుగుతున్న లైంగిక వేధింపులు, మానసిక ఆరోగ్యం చట్టపరమైన అంశాలను పరిచయం చేయడం వంటి అంశాలపై సామర్థ్య నిర్మాణ శిక్షణ కార్యక్రమం జిల్లా మానసిక ఆరోగ్య కౌన్సిలర్ ఎస్ అనూష నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈమధ్యకాలంలో పిల్లలపై వేధింపులు, ఆకృత్యాలు , వింటూ చూస్తూన్నామని, 18 సంవత్సరాలు కంటే తక్కువ ఉన్న బాలిక లేదా బాలుడులను లైంగిక గా వేధించరాదని పేర్కొన్నారు. బాల్యమంతా సంతోషంతో వారు గడపాలి కానీ కొంతమంది వారిని లైంగికంగా వేధిస్తున్నారని అన్నారు. వ్యక్తుల లైంగిక ప్రేరణకు పిల్లలను ఉపయోగించడం నేరమని,లైంగిక నేరముల నుండి పిల్లలను రక్షించడానికి ఫోక్సో చట్టం రక్షణ కల్పిస్తుందని అన్నారు, మీ మీ పరిధిలో ఉండే పిల్లలకు గుడ్ టచ్ , బ్యాడ్ టచ్ గురించి వివరించి చెప్పాలని, బ్యాడ్ గా ఎవరన్నా టచ్ చేస్తే వెంటనే తల్లిదండ్రులకు లేదా టీచర్స్ కి చెప్పాలని వాళ్ళకి తెలియజేయాలన్నారు. పిల్లలందరూ మానసికంగా ఆరోగ్యంగా ఉండేటట్లు వారికి పర్సనల్ కౌన్సిలింగ్ ఇవ్వాలని తెలిపారు. డివిజనల్ సూపర్వైజర్ జి కమల్ శేషు మాట్లాడుతూ పిల్లలలో వేధింపులు నాలుగు రకాలుగా జరుగుతూ ఉంటాయి అని అవి శారీరిక వేధింపులు, మానసిక వేధింపులు, లైంగిక వేధింపులు, నిర్లక్ష్యం వంటివి జరుగుతూ ఉంటాయని పిల్లలను గట్టిగా తిట్టడం, భయపెట్టడం, తక్కువగా చేసి మాట్లాడడం చేయరాదని తెలిపారు. ఆహారము, ఆరోగ్యము, విద్య వంటి కనీస అవసరములు అందాలని , బాల్యవివాహాలు జరగకుండా చూడాలని తెలిపారు. బాల్యంలో గర్భిణీ రావడం వలన ఆరోగ్యపరమైన సమస్యలు వస్తున్నాయని తెలిపారు. హెల్త్ అసిస్టెంట్ ప్రకాష్, రామచంద్రపురం మండల మహిళా పోలీసులు, అంగన్వాడి టీచర్లు తదితరులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్ లు పంపిణీ కార్యక్రమంజీలు



గుమిల్లి మార్చి 24 (శ్రీ చక్ర) జీలుగుమిల్లి మండలం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకర్ చైర్మన్డ పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొరగం శ్రీనివాసులు అఓఖీఈ చెక్కులు పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి పేదలు మరియు మధ్య తరగతి కుటుంబాలకు చెక్కులు పంపిణీ చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. నేరుగా లబ్ధిదారుల స్వగ్రామానికి వెళ్లి చెక్కులు పంపిణీ చేయడం జరిగింది మొడియం వెంకట కృష్ణ కు సీఎం సహాయ నిధి నుండి చెక్ అందించడం జరిగింది అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుంకవల్లి సాయి, మొగపర్తి సోంబాబు,గద్దె సుబ్రహ్మణ్యం, బలగాని అఖిల్,వెలగ అజయ్, తదితరులు పాల్గొన్నారు



## పొగాకు కనుగోలు కేంద్రం ప్రారంభం

జంగారెడ్డిగూడెం మార్చి 24 (శ్రీ చక్ర) జంగారెడ్డిగూడెం డివిజన్ పరిధిలోగల 2025బి 26 సంవత్సరమునకు పొగాకు రైతులకు బుధవారం ఉదయం 7.30, ని. నుండి పొగాకు వేలం ప్రారంభించబడుతుందని కావున రైతులందరూ మొదటి రోజే వేలం ప్రారంభానికి హాజరు కావలసిందిగా పొగాకు బోర్డు వేలం నిర్వహణ అధికారి తెలిపారు

## ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ ర్యాలీ నిర్వహణ

### డాక్టర్ల సూచనతో టిబి ని నివారించవచ్చు.జిల్లా వైద్యాధికారిణి వాణిశ్రీ.






మార్కాపురం మార్చి 24 ( శ్రీ చక్ర)మార్కాపురం.జిల్లా.వైద్య,ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ క్షయ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం న పట్టణంలోని మాడవీధులలో టీబీ వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది..ముందుగా ఆర్డిఓ ఆఫీస్ నందు ప్రారంభమైన 100 రోజుల అవగాహన ర్యాలీని ఆర్డిఓ పెంచల ప్రభాకర్ జెండా ఊపి ప్రారంభించారు..ప్రపంచంలో టిబి వ్యాధితో బాధపడుతున్న వారు అధికంగా ఉన్నారని,ప్రజలందరూ కలసి టీబీ ని అంతం చేద్దామని అందరి.చేత.ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం జిల్లా ఆరోగ్యశాఖ అధికారిని టి.వాణిశ్రీ మాట్లాడుతూ ప్రజల్లో టీబి పై మరింత అవగాహన,పెంచి వ్యాక్సిన్ తీసుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు.జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ రాహుల్ మాట్లాడుతూ టీబీ తప్పక నయమయ్యే వ్యాధి అని,రెండు వారాలు మించి దగ్గు,జ్వరము,బరువు తగ్గుదల గళ్ళలో రక్తం పడడం మొదలగు లక్షణాలు కనిపిస్తే దగ్గర్లో ఉన్న ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి పరీక్షలు చేయించుకుని వైద్యాధికారుల సూచనలతో పూర్తిస్థాయిలో మందులు వాడగలిగితే టీబీ వ్యాధి ని అంతం చేయొచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారులు,సూపర్వైజర్లు,ఏఎన్ఎంలు, ఆశాలు,స్వచ్ఛంద సేవ సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## పేదలకు ఇళ్ల స్థలాలు, సాగుభూమి కేటాయించాలి

### సిపిఐ ధర్నా పార్టీ జిల్లా కార్యదర్శి ఎం.ఎల్ నారాయణ డిమాండ్



మార్కాపురం మార్చి 24 ( శ్రీ చక్ర)మార్కాపురం. అర్హులైన పేదలందరికీ నివాస స్థలాలు, పక్కా గృహాలు, వృద్ధులకు పెన్షన్ లు మంజూరు చేయాలని అనేక సంవత్సరాలుగా ఆందోళన చేస్తున్నప్పటికీ పాలకవర్గాలు పట్టించుకోక పోవడం దుర్మార్గమైన చర్యని జిల్లా సిపిఐ కార్యదర్శి ఎంఎల్. నారాయణ ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు పేదలకు నివాస స్థలాలు.మంజూరుచేయాలనిసిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఆ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా జరిగింది. ఈ సందర్భంగా ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎన్ డి ఏ కూటమి ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. భూమిలేని నిరుపేదలకు సాగుభూమి పంపిణీ చేయాలని, టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు వెంటనే అందజేయాలని, అద్దె ఇళ్లలో నివసిస్తున్న పేదలకు అద్దె భారం ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు.ఇటీవల విడుదలైన జి.ఓ. నెంబర్ 23 లో ఉన్న కఠిన నిబంధనలు పేదలకు తీవ్ర అన్యాయం చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. గతంలో ఇంటి స్థలం పొందిన వారు లేదా పన్నులు చెల్లించిన వారిని అనర్హులుగా ప్రకటించడం తగదని ఆగ్రహం వ్యక్తం చేశారు.భూ మాఫియాను అరికట్టాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, పెన్షన్లు మంజూరు చేయాలని, గ్రామాలు మరియు పట్టణాల్లో దళితవాడల్లో శ్మశానవాటికలు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.పేదల హక్కుల సాధన కోసం ప్రజలు ఐక్యంగా ముందుకు వచ్చి ఈ ఆందోళనలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి షేక్ ఖాసిం, నాయకులు అందే నాసరయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకుడు షేక్ మహబూబ్ భాషతో పాటు సిపిఐ పట్టణ కార్యదర్శి చిత్తారీ పెద్దన్న, నాయకులు గుండాల కాశయ్య, దొనకొండ కేశవ రావు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.ధర్నా కార్యక్రమానికి ముందు సిపిఐ ఆధ్వర్యంలో పూల సుబ్బయ్య శాంతి భవన్ నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ప్రదర్శన సాగింది.ధర్నా అనంతరం పై.సమస్యలతోకూడిన .వినతిపత్రాన్ని సిపిఐ నాయకులు ఆర్డీవో కార్యాలయంలో అందజేశారు.



# జ్ఞాపకంగా కృష్ణా ప్యాలెస్'

విజయవాడ, మార్చి 24, కృష్ణా నదిపై బ్రిటిషర్ల హయాంలో నిర్మించిన బ్రిడ్జి చరిత్రలో జ్ఞాపకంగా మిగలబోతోంది. 130 ఏళ్లకుపైగా చరిత్ర ఉన్న కృష్ణా ప్యాలెస్ బ్రిడ్జి పిల్లర్ల కూల్చివేతలు మొదలు పెట్టారు. కొత్త డబుల్ లైన్ రైల్వే బ్రిడ్జి నిర్మాణం చేసేందుకు ఈ పాత బ్రిడ్జి పిల్లర్లను కూల్చివేయబోతున్నారు.హైడ్రాలిక్ క్రేన్ల సాయంతో కూల్చివేతలు సాధ్యం కాకపోవడంతో.. అధికారులు లిమిటెడ్ బ్లాస్టింగ్ విధానంలో కూల్చేందుకు సిద్ధమవుతున్నారు.130 ఏళ్లకుపైగా చరిత్ర కలిగిన బ్రిటీష్ కాలం నాటి రైల్వే బ్రిడ్జి కనమరుగు కాబోతోంది. 1893లో ప్రారంభించిన ఈ బ్రిడ్జి స్థానంలో కొత్తగా డబుల్ లైన్ బ్రిడ్జిని నిర్మించడం కోసం రైల్వేశాఖ కసరత్తు చేస్తోంది. గతంలోనే ఈ బ్రిడ్జిపై ఉన్న నిర్మాణాన్ని కూల్చివేయగా.. ప్రస్తుతం ఈ బ్రిడ్జికి సంబంధించి మిగిలిన పిల్లర్లను తొలగించే పనులు చేపట్టారు. రెండు వారాలకు పైగా హైడ్రాలిక్ క్రేన్ల సహాయంతో పిల్లర్లను పగలగొట్టాలని ప్రయత్నించారు.. కానీ వీలు పడలేదు. అందుకే ఈ పిల్లర్లను కూల్చివేసేందుకు లిమిటెడ్ బ్లాస్టింగ్ పద్ధతిలో కూల్చివేతలు ప్రారంభించనున్నారు. ఈ విధానంలో ఒక్కో పిల్లర్‌ను తొలగించకుంటూ పోతారు. దీనికి చాలా సమయం పడుతుందని చెబుతున్నారు. 1856 ప్రాంతంలో అప్పటి బ్రిటీష్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎంఎస్ఎం (మద్రాస్ టు సదరన్ మరాఠా) రైల్వేలో విజయవాడ ఓ భాగంగా ఉండేది. 1893లో కృష్ణానదిపై మూడు కిలోమీటర్ల పొడవున మీటర్ గేజ్ విధానంలో ఈ రైల్వే బ్రిడ్జిని ప్రారంభించారు. వంతెన ప్రవేశ మార్గంలో కోట బురుజులను తలపించే రెండు నిర్మాణాలు ఉండటం, అవి చూసేందుకు ప్యాలెస్‌ను తలపించడంతో.. ఈ బ్రిడ్జికి కృష్ణా ప్యాలెస్‌గా పేరు పెట్టారు. ఈ బ్రిడ్జి నిర్మాణానికి స్టీల్ వాడకుండా రాతి బండలు, గానుగ సున్నం సాయంతోనే అత్యంత పటిష్టంగా నిర్మించారు. అందుకే ఇన్నేళ్లు గడిచినా పిల్లర్లను కూల్చడానికి శ్రమించాల్సి వస్తోంది.1897లో ఈ రైల్వే బ్రిడ్జిని బ్రాడ్ గేజ్‌గా అప్‌గ్రేడ్ చేశారు. అనంతరం రైల్వేశాఖ ఈ బ్రిడ్జికి తూర్పు, పశ్చిమ వైపున రైల్వే బ్రిడ్జిలు నిర్మాణం చేసింది. 1985 వరకు ఈ వంతెన సేవలు అందించింది. 1993లో అధికారికంగా ఈ వంతెనపై రాకపోకలు నిలిపేశారు. ఆ తర్వాత కృష్ణా ప్యాలెస్ బ్రిడ్జి వయాడక్ట్‌ను తొలగించగా.. అప్పటి నుంచి ఈ పిల్లర్లు మాత్రమే ఉండిపోయాయి. అయితే ప్రస్తుతం విజయవాడ, గూడూరు మధ్య మూడో రైల్వే లైన్ నిర్మాణం చేపట్టడంతో.. డబుల్ లైన్ రైల్వే బ్రిడ్జి నిర్మించాలని ప్లాన్ చేశారు. అందుకే ప్రస్తుతం చారిత్రక కృష్ణా ప్యాలెస్ బ్రిడ్జికి సంబంధించి మిగిలిన పిల్లర్లను కూడా తొలగించాలని నిర్ణయించారు.130 ఏళ్లకుపైగా చరిత్ర ఉన్న బ్రిడ్జికి సంబంధించిన పిల్లర్లను తొలగించొద్దని కోరుతూ గతంలో కొందరు రైల్వే అధికారులకు లేఖలు రాశారు. దీంతో ఈ బ్రిడ్జి జోలికి వెళ్లలేదు.. కానీ ఇప్పుడు డబుల్ లైన్ రైల్వే బ్రిడ్జి కోసం కృష్ణా ప్యాలెస్ వంతెన పిల్లర్లను తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒకవేళ ఈ వంతెన పిల్లర్లను అలాగే వదిలేసి కొంత దూరంలో కొత్త బ్రిడ్జి నిర్మించాలన్నా అనుమతుల విషయంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. అందుకే ఈ పాత బ్రిడ్జిని తొలగించి.. కొత్త బ్రిడ్జిని నిర్మించాలని ప్లాన్ చేశారు. ముందుగా పిల్లర్లను తొలగించే ప్రక్రియను మొదలు పెట్టారు.కానీ వంతెన పిల్లర్లు ఇప్పటికీ పటిష్టంగా ఉండటంతో.. హైడ్రాలిక్ క్రేన్ల సాయంతో వాటిని తొలగించడం సాధ్యం కాలేదు. అందుకే లిమిటెడ్ బ్లాస్టింగ్ విధానంలో ఈ పిల్లర్లను కూల్చే పనులు ప్రారంభించనున్నారు. ఈ విధానంలో తక్కువ మోతాదులో పేలుడు పదార్థాలను ఉపయోగించి, పిల్లర్లకు పగుళ్లు వచ్చేలా చేస్తారు. ఆ తర్వాత హైడ్రాలిక్ క్రేన్ల సాయంతో తొలగిస్తారు. దీంతో విజయవాడ చరిత్రలో 'కృష్ణా ప్యాలెస్' వంతెన జ్ఞాపకంగా మిగలబోతోంది

# కాసులు కురిపిస్తున్న ఎర్ర బంగారం

గుంటూరు, మార్చి 24 తెలుగు రాష్ట్రాల్లో పండించే మిరప పంటకు ప్రపంచ స్థాయిలో గిరాకీ ఎక్కువే. నాణ్యతతోపాటు మంచి రంగు, రుచి, ఘాటు వీటికి ఉంటుంది. అయితే మిరప రైతులకు గిట్టుబాటు ధర దొరక్క యేటా అప్పుల ఊబిలో కూరుకుపోయి నష్టాలు చూసేవారు. దీంతో నష్టాల బాధలు భరించలేక చాలా మంది రైతులు మిరపను సాగుచేయలేమంటూ చేతులెత్తేశారు. ఇక మరికొంతమంది రైతులు చేస్తున్న సాగు విస్తీర్ణంను తగ్గించుని కొద్ది మొత్తంలో మాత్రమే మిరప పంటను పండిస్తున్నారు. అయితే ఈ ఏడాది మాత్రం మిరప పంట రైతులకు కనీవినని రీతిలో కాసులు కురిపించనున్నాయి. అందుకు కారణం మార్కెట్లో మన ఎర్రబంగారానికి ధరలు ఆశాజనకంగా ఉండటమే.ముఖ్యంగా ఏపీలో జనవరి నుంచి మిర్చి ధరల్లో క్రమ క్రమంగా పెరుగుదల కనిపించింది. క్వింటాలుకు సగటున రూ.20 వేల వరకు ధర లభిస్తోంది. జనవరి నుంచి ఇప్పటి వరకు సగటున క్వింటాలుకు రూ.5 వేలకు పైగానే ధర పెరిగింది. మిర్చికి డిమాండ్ పెరగడంతో వ్యాపారులు నేరుగా గ్రామాలకు చేరుకుని మధ్యవర్తుల జోక్యం లేకుండానే రైతుల వద్ద నుంచి పంట కొనుగోలు చేస్తున్నారు. దీంతో గత నాలుగైదేళ్లుగా నష్టాలను చూసిన మిర్చి రైతులకు తాజా ధరలు ఉపశమనం అందించాయి. మార్కెట్లో మంచి ధర పలకడంతో ప్రస్తుతం శీతల గోదాముల్లో నిల్వ చేసిన సరకు కొద్ది కొద్దిగా తగ్గడం మొదలైంది. ఇక గుంటూరు మార్కెట్ యార్డుకు గత వారంలో 1.29 లక్షల బస్తాల మిరప రాగా.. ఇందులో ఏకంగా 1.26 లక్షల బస్తాల వరకు అమ్ముడయ్యాయి. అయితే మిర్చి సాగు ఈసారి ఒక్క ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే కాదు.. కర్ణాటక, తెలంగాణ, గుజరాత్, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో సైతం తగ్గింది.ఉత్పత్తి తగ్గడంతో డిమాండ్ పెరిగినట్లైంది. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్?లో డిమాండ్ అధికంగా ఉండటంతో జనవరి నెల నుంచే ధరల్లో మార్పులు చోటు చేసుకున్నాయి. గతేడాది క్వింటాల్ మిర్చీ కేవలం రూ. 10 వేలలోపు మాత్రమే పలికింది. ఈ సారి రూ.20 వేలకు పైగానే ధర పలుకుతోంది. తేజ మిర్చి ధర జనవరి, ఫిబ్రవరిలో రూ.15 వేలు ఉంటే ప్రస్తుతం ఏకంగా రూ.19,500కు చేరుకుంది. తాలు రకం కూడా క్వింటాలు ధర రూ.10 వేలకు పైగానే పలుకుతుంది. ఇలా జనవరి నెల నుంచే అన్ని రకాల మిర్చీకి ధరల్లో ఘననీయమైన పెరుగుదల కనిపించింది. పంటలు



50 శాతం తగ్గడం, గోదాముల్లో మిర్చీ నిల్వలు తక్కువగా ఉండటంతో వ్యాపారులు పోటీపడి మరీ పంటను కొనుగోలు చేస్తున్నారు. మార్కెట్?లో ధరలు ఊపందుకోవడంతో రైతులు మిర్చి పంట కోతలు కోసిన వెంటనే త్వరితగతిన ఆరబెట్టి మార్కెట్‌కు తరలిస్తున్నారు. అన్ని ఖర్చులూ కలుపుకుని ఎకరాకు రూ.4 లక్షల వరకు పంట ఉత్పత్తి వ్యయం అవుతోంది. ఎకరానికి 25 క్వింటాళ్ల దిగుబడి వస్తే సగటున క్వింటాలుకు రూ.18 వేలు వేసిన పాతిక క్వింటాళ్లకు రూ. 4.50 లక్షల వరకు చేతికొచ్చే అవకాశం ఉంది.వరుసగా నష్టాలు రావడంతో ఇక సాగు చేయడం తమ వల్ల కాదంటూ కొందరు మిరప సాగు చేయలేదు. ఇది కాస్త కలిసి వచ్చింది. జనవరి ప్రారంభం వరకు నామమాత్రం ధరలు ఉన్నా.. కొత్త సంవత్సరం నుంచి మిరప ధరలు పైపైకి చేరాయి. ప్రస్తుతం క్వింటాల్ మిరపకు సగటున రూ.20 వేల ధర పలుకుతోంది. జనవరికి నేటికి ధరను పోలిస్తే.. సుమారు 5 వేల రూపాయల వరకు పెరిగింది. ప్రస్తుతం మిరపకు డిమాండ్ బాగా ఉండటంతో.. వ్యాపారులు గ్రామాలకు వెళ్లి నేరుగా రైతుల వద్ద నుంచి మిరప కొనుగోలు చేస్తున్నారు. తాజా పరిణామంతో గత ఐదేళ్లుగా మిరప సాగుతో నష్టాలు చవి చూసిన రైతులు ఈసారి లాభాలను కళ్ల చూస్తున్నారు.మిర్చికి ప్రస్తుతం ఎంత డిమాండ్ ఉందంటే.. గత మంగళవారం గుంటూరు మార్కెట్ యార్డుకు 1.29 లక్షల బస్తాల మిర్చి రాగా, 1.26 లక్షల బస్తాలు అమ్ముడుపోయాయి. దీన్ని బట్టి మిర్చికి డిమాండ్ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ సంవత్సరం రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాక గుజరాత్, మధ్యప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో కూడా మిరప సాగు తగ్గిపోయింది. అటు అంతర్జాతీయ మార్కెట్ లో మిర్చికి మంచి డిమాండ్ ఉండటంతో.. ఈ సంవత్సరం జనవరి నుంచి మిర్చి ధర క్రమంగా పెరుగుతూ వస్తోంది. గతేడాది ఇదే సమయానికి రూ.10 వేలకు అమ్ముడుపోయిన మిర్చికి ఇప్పుడు రూ.20 వేల ధర పలుకుతోంది.సన్న రకాలకు డిమాండ్ బాగా పెరిగింది. దీంతో ఈ సంవత్సరం జనవరి, ఫిబ్రవరిలో రూ.15 వేలు ఉన్న తేజ మిర్చి క్వింటాల్ ధర ప్రస్తుతం రూ.19,500కు చేరింది. తాలు ధరలు క్వింటాలుకు రూ.10 వేలకు పైనే ఉన్నాయి. ధరలు ఆశాజనకంగా ఉండటంతో రైతులు మిరప కోసిన వెంటనే ఆరబెట్టి అమ్మేస్తున్నారు.ఇదిలా ఉంటే ఈ సంవత్సరం మిరప సాగుకు పెట్టుబడులు భారీగా పెరిగాయి. అన్ని ఖర్చులూ కలిపి ఎకరాకు రూ.4 లక్షల వరకు ఖర్చు అవుతుందంటున్నారు అన్నదాతలు. ఎకరాకు 25 క్వింటాళ్ల దిగుబడి వస్తే.. సగటున క్వింటాలుకు రూ.18 వేల ధర లభిస్తే.. అప్పుడు రూ.4.50 లక్షల వరకు చేతికొస్తోందని తెలిపారు.

# రాజ్యసభకు యనమల, సానా

కాకినాడ, మార్చి 24 కూటమిలో రాజ్యసభ రేసు ఆసక్తికరంగా మారింది. త్వరలో ఏపీలో నాలుగు రాజ్యసభ సీట్లు ఖాళీ కాబోతున్నాయి. దీంతో పెద్దల సభ రేసులో..తెలుగు తమ్ముళ్లు పెద్ద క్యూ కట్టారు. పైరవీల పర్వం నెక్ట్స్ లెవల్‌కు చేరుకుంది. నాలుగు స్థానాల సీట్లలో టీడీపీకి రెండు, జనసేన, బీజేపీకి చెరో సీటు దక్కే అవకాశం ఉంది. టీడీపీకి దక్కే రెండింటిలో గతేడాది ఎన్నికైన సానా సతీష్ ఏడాదిన్నరలోనే పదవీ విరమణ చేస్తుండటంతో ఆయనకు మళ్లీ రెన్యూవల్ చేస్తారని పార్టీలో జోరుగా ప్రచారం జరుగుతోంది. దీంతో టీడీపీకి కొత్తగా దక్కేది ఒక్క సీటేనన్న అంచనాలు ఉన్నాయి.ఆ ఒక్క సీటు కోసం టీడీ జనార్ధన్ పేరు ప్రధానంగా వినిపిస్తోంది. ఆయన సీఎం చంద్రబాబు రాజకీయ కార్యదర్శిగా ఉన్నారు. టీడీపీ మాజీ పొలిట్ బ్యూరో మెంబర్, గతంలో ఎమ్మెల్సీ. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో టీడీ జనార్ధన్‌ను రాజ్యసభకు పంపితే..ఢిల్లీ పనులన్నీ చక్కబెడతారని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇదే టైమ్‌లో మరో సీనియర్ లీడర్ యనమల రామకృష్ణుడు రాజ్యసభ బెర్త్ కోసం ఎన్నో ఆశలు పెట్టుకున్నారు.తెలుగుదేశం పార్టీ పుట్టిన దగ్గర నుంచి యనమల రామక్రిష్ణుడు పార్టీలో ఉన్నారు. 1983లోనే ఆయన ఎమ్మెల్యేగా గెలిచి..ఎన్టీఆర్ మంత్రి వర్గంలోనే కీలక మంత్రి పదవులు నిర్వహించారు. ఇక చంద్రబాబు హయాంలో స్పీకర్‌గానే కాకుండా ఆర్థిక మంత్రిగా సుదీర్ఘ కాలం పనిచేస్తూ ఎన్నో బడ్జెట్లను ప్రవేశపెట్టారు. పన్నెండేళ్ల పాటు ఎమ్మెల్సీగా ఉన్నారు. అయితే యనమల చిరకాల కోరిక రాజ్యసభకు వెళ్లాలని. దశాబ్ద కాలంగా ఆయన పెద్దల సభకు వెళ్లాలని ఆశపడుతున్నారు. కానీ ఇప్పటివరకు అవకాశం లేదు.ఇప్పుడా ఆ ముహూర్తం దగ్గర పడిందా అంటే అవుననే ప్రచారం జరుగుతోంది. అయితే సానా సతీష్‌కు రెన్యూవల్ చేయగా..మిగిలిన సీటును సీనియర్లలో ఎవరికో ఒకరికి ఇవ్వాలని చంద్రబాబు ఫిక్స్ అయినట్లు టాక్. పైగా ఆ సీటు బీసీలకు ఇస్తారని అంటున్నారు. ఈ రెండు ఈక్వేషన్స్ బట్టి చూస్తే యనమల స్వీట్ న్యూస్ పక్కా అన్న మాట బలంగా వినిపిస్తోంది. గతేడాది మార్చిలోనే ఆయన ఎమ్మెల్సీ పదవి గడువు ముగిసింది. దీంతో పెద్దాయనకు సముచితమైన గౌరవం దక్కాలంటే కచ్చితంగా రాజ్యసభకు పంపడమే బెటర్ అని పార్టీ పెద్దలు భావిస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.యనమల చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడు. ఆంతరంగికుడిగా మెలుగుతారు కూడా. ఇద్దరూ సమ వయస్కులు. ఇద్దరూ రాజకీయంగా కలసి మెలసి ఉంటూ టీడీపీలో కీలక దశకు చేరుకున్న వారు. దాంతో చంద్రబాబు తన మిత్రులకు..పైగా సీనియర్లకు గౌరవనీయమైన స్థానం కల్పించే యోచనలో ఉన్నట్లు చెబుతున్నారు. గతేడాది సీనియర్ లీడర్ అశోక్ గజపతి రాజుకు గోవా గవర్నర్‌గా అవకాశం దక్కింది. ఇప్పుడు మరో సీనియర్ నేత యనమల వంతు వచ్చిందని..ఆయనకు రాజ్యసభ సీటు రిజర్వ్ అయిందని చెబుతున్నారు. త్వరలోనే చంద్రబాబు నోట యనమలకు గుడ్ న్యూస్‌ను వినిపించబోతున్నారని పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది.అయితే ఈ మధ్యే యనమల అల్లుడు, ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ డ్రగ్స్ కేసులో ఇరుక్కోవడం పెద్ద రచ్చగా మారింది. ఆ ఎఫెక్ట్‌తో యనమల అవకాశాలు ఏమైనా పోతాయా అనే ప్రచారం నడుస్తుండగా..అలాంటిదేమీ లేదని అంటున్నారు. యనమల టీడీపీ పుట్టినప్పటి నుంచి నిబద్ధతతో పార్టీకి సేవ చేస్తున్న లీడర్. ఆయన అనుభవం, పార్టీకి చేసిన సేవ లెక్కలోకి వస్తాయని చెబుతున్నారు. మొత్తానికి యనమల పెద్దల సభలోకి అడుగు పెట్టాలన్న కోరిక మరో రెండు నెలలలో తీరిపోతుందని అంటున్నారు. లాస్ట్ మినిట్ ఏమైనా మార్పులు చేర్పులు జరుగుతాయా? లేక యనమలకు బెర్త్ పక్కానా అనేవి చూడాలి.

## డ్యామేజ్ కంట్రోల్ కోసం వైసీపీ రూట్ మార్చిందా?


విశాఖపట్టణం, మార్చి 24,ఏపీ పాలిటిక్స్‌లో గాజువాకకు స్పెషల్ పొలిటికల్ బ్యాగ్రౌండ్ ఉంది. మిగిలిన నియోజకవర్గాల్లాగా..ఇక్కడ క్యాస్ట్ పాలిటిక్స్ చేయడం అంత ఈజీ కాదన్న అభిప్రాయం ఉంది. అయితే గత ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగానే కాదు..గాజువాకలోనూ వైసీపీ వేసిన వ్యూహాలు ఏ మాత్రం వర్కౌట్ కాలేదు. ఘోర పరాజయం తప్పలేదు. దీంతో ఇప్పుడు లోకల్ బాడీ ఎన్నికలకు ముందు వైసీపీ పెద్దలు కాస్త అలర్ట్ అయినట్లు కనిపిస్తోంది. గాజువాక మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డిని వైసీపీ స్టేట్ పొలిటికల్ అఫైర్స్ కమిటీలో సభ్యుడిగా నియమించింది. వైసీపీకి పీఏసీ అనేది చాలా ప్రెస్టీజియస్. సీనియర్ లీడర్లు, మాజీ మంత్రులు, కీలక నేతలకు మాత్రమే చోటు దక్కుతుంది.కానీ గాజువాకలో కేవలం ఒకే ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిచిన తిప్పల నాగిరెడ్డిని పీఏసీలోకి తీసుకోవడం వెనుక వైసీపీ స్ట్రాటజీ ఏంటన్నది విశాఖ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. నాగిరెడ్డి కేవలం ఒకే ఒక్కసారి గెలిచినా సరే సంచలన విజయాన్ని రికార్డు క్రియేట్ చేశారు. 2019లో జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను 16వేల ఓట్లతో ఓడించి తన పేరు రీసౌండ్ చేసేలా గుర్తింపు పొందారు. అయితే మాత్రం ఏం లాభం..గత ఎన్నికల్లో వైసీపీ అనూహ్యంగా ఆయన్ను పక్కన పెట్టింది. వృద్ధాప్యం..అనారోగ్యం..కారణంగా తన కుమారుల్లో ఎవరో ఒకరికి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలంటూ నాగిరెడ్డి హైకమాండ్‌కు ఛాయిస్ ఇచ్చి సైలెంట్ అయిపోయారు.పవన్‌ను ఓడించిన నేతగా నాగిరెడ్డికి క్రెడిట్ ఉన్నా తన కుమారులకు టికెట్ ఇవ్వాలంటూ ఆయన చేసిన రిక్వెస్ట్‌ను వైసీపీ అధిష్టానం లైట్ తీసుకుంది. క్యాస్ట్ ఈక్వేషన్స్‌తో యాదవ సామాజికవర్గానికి చెందిన నేతను బరిలో నిలిపితే విజయం వరిస్తుందని అంచనా వేసి ఉరుకూటి చందు అనే నేతకు నియోజకవర్గ బాధ్యతలు కూడా అప్పగించారు. వైసీపీ తీసుకున్న ఈ నిర్ణయం గాజువాకలో గందరగోళం సృష్టించినా సరే పార్టీ పెద్దలు వెనక్కి తగ్గలేదు. యాదవ సామాజికవర్గానికి చెందిన ఉరుకూటి చందుకే టికెట్ అనే సంకేతాలను బలంగా పంపారు. అంతా బాగానే ఉందనుకున్న సమయంలో..కాపు సామాజికవర్గానికి చెందిన గుడివాడ అమర్‌నాథ్‌ను లాస్ట్ మినిట్‌లో గాజువాక బరిలోకి దించారు. కూటమి తరుపున యాదవ సామాజికవర్గ నేత పల్లా శ్రీనివాసరావు బరిలోకి దిగడంతో..కాపు ఈక్వేషన్స్..స్టీల్ ప్లాంట్ పరిరక్షణ అంటూ వైసీపీ వేసిన స్కెచ్‌లన్నీ గాల్లో కొట్టుకుపోయాయి. రాష్ట్రంలోని 175 ఎమ్మెల్యేల్లో..గాజువాకలోనే టీడీపీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్‌కు అత్యధిక మెజార్టీ వచ్చింది.ఘోర ఓటమి తర్వాత ఇప్పుడు వైసీపీ పెద్దలకు అసలు సీన్ అర్థమైందన్న టాక్ వినిపిస్తోంది. త్వరలో స్థానిక, విశాఖ కార్పొరేషన్ ఎన్నికలు రానుండటంతో పట్టు నిలుపుకోవాలన్న ఉద్దేశంతో కీలక నిర్ణయాలు తీసుకుంటుందట.

# టాటూ వేయించుకున్నారా..? అయితే మీకు గుడ్ న్యూస్



టాటూ అంటే శరీరంలోని చర్మంపై సూదితో రంగులను గుచ్చి వేయించుకునే ఒక రకమైన చిత్రం లేదా అక్షరం. ఇది ఒక రకమైన శరీర అలంకరణ. టాటూలు చాలా కాలం నుండి ప్రపంచంలోని వివిధ సంస్కృతులలో ఉపయోగించబడుతున్నాయి. అవి కొన్నిసార్లు ఆధ్యాత్మిక లేదా సాంస్కృతిక ప్రాముఖ్యతను కలిగి ఉంటాయి.టాటూ వేయించుకోవడం ప్రధానంగా ఒక వ్యక్తిగత ఎంపిక. ఇది కళాత్మకంగాను, ఆత్మనిర్వచనంగాను ఒక వ్యక్తిని ప్రతిబింబిస్తుంది. దీని వల్ల వచ్చే లాభాలు ఎక్కువగా మానసికమైనవే. టాటూ వేయించుకోవడం వల్ల కలిగే కొన్ని లాభాలు: తమ శరీరంపై ఒక కళాఖండాన్ని మోసుకునే భావన చాలా మందికి ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. టాటూ ఒక వ్యక్తి యొక్క విలువలు, అనుభవాలు, అభిరుచులను ప్రతిబింబిస్తుంది. ఇది తనను తాను గుర్తించుకోవడానికి ఒక మార్గం.ఒక ముఖ్యమైన సంఘటన, వ్యక్తి లేదా భావాన్ని జ్ఞాపకం చేసుకోవడానికి టాటూ ఒక శాశ్వతమైన మార్గం.అదే రకమైన టాటూలు ఉన్న వ్యక్తులతో కనెక్ట్ అవ్వడానికి ఇది ఒక మార్గం.టాటూలు ఒక రకమైన కళాత్మక అభివ్యక్తి. " లోదుస్తులు ధరించి పడుకుంటే అంతే సంగతి..!" టాటూ వేయించుకోవడం వల్ల కలిగే కొన్ని నష్టాలు: అంటువ్యాధులు, అలర్జీలు వంటివి వచ్చే అవకాటం ఉంది.కొంతమంది తర్వాత తమ టాటూ గురించి పశ్చాత్తాపపడవచ్చు.కొన్ని వృత్తులలో టాటూలు అంగీకరించబడకపోవచ్చు. టాటూ వేయించుకోవాలని నిర్ణయించుకునే ముందు ఈ విషయాలను గుర్తుంచుకోండి: మీరు ఎంచుకునే డిజైన్ మీకు ఎంతకాలం నచ్చుతుందో ఆలోచించండి. అనుభవం ఉన్న, పరిశుభ్రమైన పద్ధతులను పాటించే ఆర్టిస్ట్‌ని ఎంచుకోండి.టాటూ వేయించుకోవాలనుకునే స్థానం కూడా ముఖ్యం.టాటూ వేయించుకున్న తర్వాత దానిని జాగ్రత్తగా చూసుకోవాలి. ముగింపు: టాటూ వేయించుకోవడం ఒక వ్యక్తిగత ఎంపిక. మీరు టాటూ వేయించుకోవాలని నిర్ణయించుకుంటే, జాగ్రత్తగా ఆలోచించి, నమ్మకమైన టాటూ ఆర్టిస్ట్‌ను ఎంచుకోండి. అలాగే, టాటూ వేయించుకున్న తర్వాత సరైన జాగ్రత్తలు తీసుకోండి.


# కుక్కలు ఆత్మహత్య చేసుకుంటాయని మీకు తెలుసా..?



కుక్కలు ఆత్మహత్య చేసుకుంటాయా అనే ప్రశ్న చాలా ఆసక్తికరమైనది. మనం సాధారణంగా ఆత్మహత్య అనేది మానవులకు సంబంధించిన విషయంగా భావిస్తాము. కానీ, కుక్కలు వంటి జంతువులు ఎందుకు ఇలాంటి ప్రవర్తనను ప్రదర్శిస్తాయనేది చాలా మందికి సందేహం. స్కాట్లాండ్‌లోని ఓవర్‌టౌన్ బ్రిడ్జి: ఈ విషయానికి సంబంధించి ప్రపంచవ్యాప్తంగా చాలా కథనాలు ఉన్నాయి. వాటిలో ఒకటి స్కాట్లాండ్‌లోని ఓవర్‌టౌన్ బ్రిడ్జికి సంబంధించినది. ఈ బ్రిడ్జిని 'డాగ్ సూసైడ్ బ్రిడ్జి' అని కూడా పిలుస్తారు. ఎందుకంటే, చాలా సంవత్సరాలుగా ఈ బ్రిడ్జి నుండి అనేక కుక్కలు దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు నివేదికలు వచ్చాయి. "కుక్కలు ఎందుకు ఏడుస్తాయో తెలుసా..?" ఎందుకు ఇలా జరుగుతుంది? కొందరు ఈ బ్రిడ్జి యొక్క భౌగోళిక స్థితి, వాతావరణం వంటి కారణాల వల్ల కుక్కలు ఆకర్షితులవుతున్నాయని భావిస్తున్నారు.కొందరు కుక్కలు కొన్ని రకాల మానసిక సమస్యలతో బాధపడుతున్నాయని, అందుకే ఈ విధంగా ప్రవర్తిస్తున్నాయని అంటున్నారు.కొందరు కుక్కల యజమానుల ప్రవర్తన, వారి మానసిక స్థితి కూడా కుక్కల ప్రవర్తనను ప్రభావితం చేస్తుందని భావిస్తున్నారు.నిజానికి ఏమి జరుగుతుందో ఇంకా తెలియదు.వీటిలో ఏ సిద్ధాంతం నిజమో ఇంకా స్పష్టంగా తెలియదు. ఈ విషయంపై పరిశోధకులు ఇంకా అధ్యయనం చేస్తున్నారు. 40 శాతం ఉన్న గిరిజనులు, ముస్లీంలే కీలకం ముఖ్యమైన విషయం: కుక్కలు ఆత్మహత్య చేసుకుంటున్నాయనే వార్తలను చూసి చాలామంది భయపడతారు. కానీ, ఈ విషయం గురించి అతిగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. కుక్కలు మానవుల లాగా భావిస్తాయి. వాటి ప్రవర్తనను అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాలి.

# గాల్‌బ్లాడర్‌లో స్టోన్స్ ఎందుకు ఏర్పడతాయి..? సర్జరీ తప్పనిసరా..?

శరీరంలోని వివిధ భాగాల్లో ఈమధ్య రాళ్లు తయారు కావడం కామన్ అయిపోయింది. మూత్రపిండాలు, పిత్తాశయంలో స్టోన్స్ ఫార్మ్ కావడం గురించి తరచుగా వినబడుతున్నాయి. మొదటగా చిన్నగా మొదలై క్రమేపీ వీటి సైజ్ పెరుగుతూ పోతుంది. తద్వారా ఆయా శరీర భాగాల్లో అసౌకర్యంతో పాటు తీవ్రమైననొప్పి కలుగుతుంది. అవసరమైతే పరిస్థితి శస్త్రచికిత్స వరకు దారితీసే అవకాశం ఉంది. కొలెస్ట్రాల్ లేదా బిలిరుబిన్ స్థాయిలు పిత్తాశయంలో అధికంగా ఉన్నప్పుడు అక్కడ రాళ్లు ఏర్పడతాయి. వాటిని బయటకు పంపించడంలో పిత్తాశయం విఫలమయ్యే పక్షంలో అవి అక్కడే ఉండిపోయి సైజ్ పెరుగుతూ ఉంటాయి. తరచుగా అక్కడ రిలీజ్ అయ్యే కొలెస్ట్రాల్, కాల్షియం మరియు ఇతర ద్రవాల వల్ల రాళ్ల పరిమాణం మరియు కూర్పులో మార్పు ఉంటుంది. "పొట్లకాయ తిన్న తర్వాత తినకూడని ఆహారాలు.. పొరపాటున తిన్నారో..?" గాల్ బ్లాడర్ లేదా పిత్తాశయంలో రాళ్ల సైజ్ పెద్దదైతే ఏకంగా



ఆ భాగాన్ని సర్జరీ చేసి తీసివేయాలని వైద్యులు నిర్ణయిస్తారు. లాపరోస్కోపిక్ కోలిసిస్టెక్టమీగా పిలిచే ఈ చికిత్స.. నొప్పితో పాటు ఇతర ఆరోగ్య ప్రమాదాల నుంచి బయటపడేందుకు ఓ సురక్షితమైన ప్రక్రియగా చెప్పవచ్చు. అయితే ఈ సమస్యకు ఖచ్చితంగా శస్త్రచికిత్స అవసరం ఉంటుందని చెప్పలేము. పిత్తాశయం వాపు, గాయం, దీర్ఘకాలిక మంట, క్యాన్సర్ లేదా సాధారణ కణితులు ఏర్పడిన సందర్భాల్లో వైద్యులు శస్త్రచికిత్స నిర్వహించి దాన్ని తొలగించాల్సి ఉంటుంది. అయితే దీన్ని నిర్ధారించేందుకు ముందుగా కొన్ని పరీక్షలు లేదా ప్రక్రియలు జరపాల్సిన అవసరం ఉండవచ్చు. ఇన్ఫెక్షన్ లేదా కాలేయ సమస్యలను తనిఖీ చేసేందుకు రక్త పరీక్ష, చెస్ట్ అల్ట్రాసౌండ్, ఉ స్కాన్‌లను రిఫర్ చేయవచ్చు. 40 శాతం ఉన్న గిరిజనులు, ముస్లీంలే కీలకం। లాపరోస్కోపిక్ పద్ధతి ద్వారా సాధారణంగా పిత్తాశయం తొలగింపు చేపడతారు. ఇందులో ఒక సెంటీమీటర్ కంటే తక్కువ సైజ్‌లో చిన్న హోల్ చేస్తారు. తద్వారా తక్కువ నొప్పితో పాటు త్వరగా కోలుకుని సాధారణ రోజువారీ పనులు చేసుకోవచ్చు. చాలా మంది రోగులు సర్జరీ అనంతరం కేవలం 4-6 గంటలలోపు నడవగలరు. 24 నుంచి 48 గంటలలోపు డిశ్చార్జ్ కావచ్చు. ఓపెన్ సర్జరీ అనేది నేడు చాలా అరుదుగా జరుగుతుంది.

# దోమల బెడదను నివారించే వంటింటి చిట్కాలు.. ఇలా చేస్తే పరార్..!

దోమలు అనేవి ప్రతి ఇంట్లోనూ సాధారణ సమస్య. ఇవి ఆరోగ్యానికి ప్రమాదకరమైన జబ్బులను వ్యాప్తి చేస్తాయి. అందుకే వీటిని నివారించడం చాలా ముఖ్యం. ఎటువంటి రసాయనాలను ఉపయోగించకుండా సహజసిద్ధమైన పద్ధతులతో దొమలను నశింపజేయవచ్చు. వంటింట్లో అందుబాటులో ఉండే కొన్ని చిట్కాలతో దోమల సమస్యను సులభంగా తగ్గించుకోవచ్చు. 1. లవంగాలు లవంగాలు – నిమ్మరసాన్ని మిక్స్ చేసి దోమలు ఉండే ప్రదేశాల్లో ఉంచండి. దీని వాసన దోమలను తట్టుకోలేకపోతుంది. లవంగపు గింజలను నీటిలో ఉడికించి ఆ నీటిని ఇంట్లో అటూ ఇటూ చల్లుకోవచ్చు. లవంగపు నూనెను దీపం వెలిగించేటప్పుడు కొన్ని చుక్కలు వేయవచ్చు. ఇలా చేయడం వల్ల దోమల బెడద తగ్గుతుంది. "కూల్ డ్రింక్స్ ఎక్కువగా తాగితే కిడ్నీలో రాళ్లు వస్తాయా? " 2. నిమ్మరసం, నిమ్మకాయ తొక్కల ఉపయోగం దోమలను ఆకర్షించకుండా చేయడానికి నిమ్మరసాన్ని నీటిలో కలిపి ఇళ్ల మూలల్లో చల్లి చూడండి. నిమ్మకాయ తొక్కలను దొమలు ఎక్కువగా చేరే ప్రదేశాల్లో ఉంచితే అవి దూరంగా ఉంటాయి. 3. వెల్లుల్లి నీరు వెల్లుల్లి రెబ్బలను కోసి గదిలో ఉంచడం ద్వారా దోమలను దూరం చేయవచ్చు. వెల్లుల్లిని నీటిలో మరిగించి ఆ నీటిని గదుల్లో స్ప్రే చేయండి. వెల్లుల్లి వాసన దోమలను దూరంగా ఉంచుతుంది. కర్పూరాన్ని చిన్న పాత్రలో వెలిగించి గదిలో ఉంచితే దొమలు మరణిస్తాయి. 4. తులసి తులసి ఆకులను నీటిలో ఉడికించి ఆ నీటిని స్ప్రే చేయవచ్చు. ఈ మొక్కలను ఇంట్లో పెంచుకోవడం ద్వారా దోమలను నివారించవచ్చు. తులసి మొక్కను ఇంటి ముందు పెంచడం వల్ల కూడా దొమలు ఇంట్లోకి రావు. తులసి ఆకుల రసం దోమలను ఆకర్షించకుండా చేస్తుంది. "ఈ ఆకుల రసం తాగండి... జీవితంలో మోకాళ్ల నొప్పులు రావు" 5. లెమన్ గ్రాస్ లెమన్ గ్రాస్ నూనెను దీపం వెలిగించేటప్పుడు కొన్ని చుక్కలు వేయవచ్చు. లెమన్ గ్రాస్ ఆకులను నీటిలో ఉడికించి ఆ నీటిని స్ప్రే చేయవచ్చు. వేప నూనెను నీటిలో కలిపి గదుల్లో స్ప్రే చేస్తే దోమలు దూరంగా ఉంటాయి. 6. కాఫీ పొడి వంటింట్లో ఉన్న కాఫీ పొడి దోమలను మటుమాయం చేయడానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. నీటి నిల్వ ప్రాంతాల్లో కాఫీ పొడిని చల్లితే దోమ గుడ్లు పగిలిపోతాయి. అదే విధంగా నిమ్మపొడి లేదా వేప పొడిని దోమలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో చల్లితే అవి దూరంగా ఉంటాయి. 7. నీలగిరి నూనె నీలగిరి నూనెను కొబ్బరి నూనెతో కలిపి చర్మంపై రాసుకుంటే దోమలు దూరంగా ఉంటాయి. ఈ నూనెను నీటిలో కలిపి స్ప్రే చేయడం ద్వారా కూడా మంచి ఫలితాలు వస్తాయి. పుదీనా ఆకులను మరిగించి, ఆ నీటిని గదుల్లో స్ప్రే చేస్తే దోమలు ఇంట్లో ఉండవు. "చింత గింజలతో ఎంత ఆరోగ్యమో తెలిస్తే అస్సలు పారెయ్యరు!" నివారణకు చిట్కాలు: నీరు నిల్వ ఉండే ప్రదేశాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచండి. ఇంట్లో వాతావరణాన్ని ఎప్పుడూ శుభ్రంగా ఉంచడం ద్వారా దోమల సమస్య తగ్గుతుంది. కిటికీలకు దోమల చంద్దులుఅమర్చడం మేలు. ఈ సహజ పద్ధతులను పాటించడం ద్వారా దోమలను దూరంగా ఉంచుకోవచ్చు . కుటుంబ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.



# ఎక్కిళ్ళు ఆరోగ్య సమస్యలకు సంకేతమా?.. అన్నం తినేటప్పుడు వస్తే ?

ఎక్కిళ్లు అనేవి శరీరంలో డయాఫ్రాగమ్ అనే కండరానికి సంబంధించి జరిగే అనియంత్రిత చర్య. ఇది ఊపిరితిత్తుల కింద ఉండే కండరమై, శ్వాసకు సహాయపడుతుంది. డయాఫ్రాగమ్ అకస్మాత్తుగా సంకోచించడం వలన శ్వాసనాళం అకస్మాత్తుగా మూసుకుపోయి ఎక్కిళ్లు వస్తాయి. ఈ శబ్దం అనేది గ్లోటిస్ నే భాగం అకస్మాత్తుగా మూసుకుపోవడం వల్ల ఉత్పన్నమవుతుంది. ఎక్కిళ్లు ఎందుకు వస్తాయి? ఎక్కిళ్లు అనేవి అనేక కారణాల వల్ల కలగవచ్చు. వేగంతో అన్నం తినడం వల్ల గాలి కూడా ఎక్కువగా పేగులలో చేరుతుంది, ఇది ఎక్కిళ్లకు దారితీస్తుంది. బిగ్గరగా నవ్వడం, వేగంగా తినడం, లేదా చల్లటి పానీయాలను తాగడం వల్ల ఎక్కువ గాలి మింగబడుతుంది. ఇలాంటి సమయంలో ఎక్కిళ్లు వచ్చే అవకాశం ఉంది. కారం ఎక్కువగా ఉన్న ఆహారం, లేదా శరీరానికి అలెర్జీ కలిగించే పదార్థాలు తీసుకుంటే ఎక్కిళ్లు వస్తాయి. మానసిక ఒత్తిడి లేదా భావోద్వేగాలు కూడా ఎక్కిళ్లకు కారణమవుతాయి. కొన్ని విటమిన్లు , ఖనిజాల లోపం కూడా డయాఫ్రాగమ్‌కు ఇబ్బంది కలిగించవచ్చు. "కూల్ డ్రింక్స్ ఎక్కువగా తాగితే కిడ్నీలో రాళ్లు వస్తాయా? " అన్నం తినేటప్పుడు ఎక్కిళ్లు రావడం అన్నం తినేటప్పుడు ప్రత్యేకంగా ఎక్కిళ్లు రావడానికి ప్రత్యేకమైన కారణాలు ఉన్నాయి. చిన్నగా నమిలి తినకుండా పెద్ద ముక్కలు మింగడం వల్ల గాలి ఊపిరితిత్తుల్లోకి చేరుతుంది. తిన్న ఆహారపు ఉష్ణోగ్రత డయాఫ్రాగమ్‌ను ప్రభావితం చేయవచ్చు. తినేటప్పుడు తగినంత నీరు తీసుకోకపోతే ఆహారం తేలికగా దిగదు, ఇది ఎక్కిళ్లకు కారణం అవుతుంది. ఎక్కిళ్లను తగ్గించే చిట్కాలు చిన్నగా చల్లటి నీటిని మెల్లగా తాగితే ఎక్కిళ్లు తగ్గుతాయి. ఒకసారి లోతుగా శ్వాస తీసుకుని కొంతసేపు ఆపి విడుదల చేయడం వల్ల ఎక్కిళ్లు తగ్గుతాయి. ఒక స్పూన్ తేనెను నోట్లో ఉంచి మెల్లగా మింగడం ఉపశమనం ఇస్తుంది. ఎక్కిళ్లు వచ్చినప్పుడు తినే ప్రక్రియను తాత్కాలికంగా ఆపి కొన్ని నిమిషాలు వేచి చూస్తే ఫలితం ఉంటుంది. ఎప్పుడు వైద్యుడిని సంప్రదించాలి? ఎక్కిళ్లు సాధారణంగా తక్కువ సేపులో తగ్గిపోతాయి. అయితే, అవి గంటల తరబడి లేదా రోజులు పాటు కొనసాగితే, అది ఓ శరీర సంబంధ సమస్యకు సంకేతం కావచ్చు. అందువల్ల వైద్యుడిని సంప్రదించడం ఉత్తమం. ఎక్కిళ్లు చిన్న సమస్యగా కనిపించినప్పటికీ, కొన్ని జాగ్రత్తలతో అవి పూర్తిగా నివారించవచ్చు. నమిలి తినడం, ఆహారాన్ని సరిగా తీసుకోవడం వంటి అలవాట్లతో ఎక్కిళ్లను తగ్గించుకోవడం సాధ్యం.





# స్పోర్ట్స్ న్యూస్


## ప్రభుత్వ ఉద్యోగిగా మారిన రింకు సింగ్..



స్పోర్ట్ డెస్క్: టీమిండియా పవర్ హిట్టర్, టీ20 ప్రపంచ కప్ 2026 విజేత రింకు సింగ్‌కు ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం నుంచి అరుదైన గౌరవం లభించింది. అతడిని రీజనల్ స్పోర్ట్స్ ఆఫీసర్‌గా యోగి సర్కార్ నియమించింది. ఈ మేరకు ఇవాళ(మంగళవారం) లఖ్‌నవూలోని లోక్ భవన్ లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో నియామ పత్రాన్ని రింకుకు సీఎం యోగి ఆదిత్య నాథ్ అందజేశారు. పొట్టి ప్రపంచం కప్ సమయంలోనే రింకు తండ్రి మరణించిన సంగతి తెలిసిందే.అంతటి విషాదంలో ఉండి కూడా తండ్రి అంత్యక్రియలు ముగిసిన వెంటనే తిరిగి జట్టుతో చేరి తన అంకిత భావాన్ని చాటుకున్నాడు. రింకు టీ20 ప్రపంచ కప్ 2026లో మొత్తం 5 ఇన్నింగ్స్‌లో 24 పరుగులు మాత్రమే చేశాడు. ఈ అన్ని మ్యాచ్‌లలో అతడు ఆఖరిలో బ్యాటింగ్‌కు వచ్చాడు. పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో కేవలం 4 బంతుల్లోనే 11 పరుగులు చేశాడు.ప్రపంచ కప్ 2026లో అతడి అంకితభావానికి గుర్తింపుగా యోగి ప్రభుత్వం ఈ ఉద్యోగంతో సత్కరించింది. రింకు సింగ్ పొందిన పోస్ట్ గ్రూప్-ఏ కిందికి వస్తుంది. జీతం, అలవెన్సులతో కలిపి రూ. 70,000 వరకు చేతికి అందుతుంది.ఇ?క రింకు సింగ్‌తో పాటు అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన మరో ఐదుగురు అథ్లెట్లకు కూడా యూపీ ప్రభుత్వం ఉద్యోగాలను ప్రకటించింది. రాజ్‌కుమార్ పాల్ (హాకీ), ప్రవీణ్ కుమార్ (పారా హైజంప్), అజిత్ సింగ్, సిమ్రాన్‌లను కూడా గ్రూప్-1లో వివిధ పోస్టుల్లో యూపీ ప్రభుత్వం నియమించింది. 2024-25 సంవత్సరానికి గాను తొమ్మిది మంది క్రీడాకారులకు రాష్ట్ర అత్యున్నత పురస్కారాలైన లక్ష్మణ్ అవార్డు, రాణి లక్ష్మీబాయి అవార్డులను అందజేశారు. వీరికి రూ. 3.11 లక్షల నగదు బహుమతితో పాటు కాంస్య విగ్రహాన్ని బహూకరించారు.లక్ష్మణ్ అవార్డు గ్రహీతలు:ఉత్తమ్ సింగ్ (ఘాజీపూర్) - హాకీవినయ్ (వారణాసి) - పారా పవర్ లిఫ్టింగ్అభిజీత్ కుమార్ (ప్రయాగ్రాజ్) - జిమ్నాస్టిక్స్‌విక్రాంత్ బలియన్ (మీరట్) - రెజ్లింగ్‌సాగర్ డాంగి (బాగ్‌పత్) - షూటింగ్‌రాణి లక్ష్మీబాయి అవార్డు గ్రహీతలు:భాను పాఠక్ (గోరఖ్‌పూర్) - పర్వతారోహణదీపక్ కుమార్ (ఘజియాబాద్) - పర్వతారోహణతాన్యా చౌదరి (సహారన్‌పూర్) - అథ్లెటిక్స్‌తనుశ్రీ పాండే (లఖ్‌నవూ ) - సాఫ్ట్ టెన్నిస్‌ఓం యాదవ్ - సాఫ్ట్ టెన్నిస్‌రాజ్‌కుమార్ పాల్ (ఘాజీపూర్) - హాకీయష్ కుమార్ (ఆగ్రా) - పారా కానోయింగ్ ముస్కాన్ యాదవ్ (ప్రయాగ్రాజ్) - సాఫ్ట్ టెన్నిస్

## ఐపీఎల్ 2026: పేసర్లు కూల్‌గా ఉంటానంటే నేను ఒప్పుకోను: శుభ్‌మన్ గిల్

ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభానికి ముందు టీమిండియా స్టార్ బ్యాటర్, గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ కీలక వ్యాఖ్యలు చేశాడు. ప్రత్యర్థి జట్లకు పరోక్ష హెచ్చరికలు జారీ చేశాడు. మంగళవారం అహ్మదాబాద్‌లో 'శుభారంభం 2026' పేరుతో గుజరాత్ టైటాన్స్ ఫ్రాంచైజీ నిర్వహించిన కార్యక్రమంలో గిల్ మాట్లాడాడు. హెడ్ కోచ్ ఆశిష్ నెహ్రా పక్కనే ఉన్న సమయంలో గిల్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి.మన జట్టులో ఫాస్ట్ బౌలర్లు కూల్‌గా ఉంటా అంటే నేను ఒప్పుకోను. అలాంటి బౌలర్లు నాకు అవసరం లేదు కూడా. మన కోచ్ నెహ్రాలాగా ఫైర్‌తో ఉండాలి. ఫీల్డర్లు క్యాచ్‌లు వదిలేస్తే ఆయన ఎలా రియాక్ట్ అయ్యేవారో అందరికీ తెలుసు. గతంలో ఎంఎస్ ధోనీ కూడా నెహ్రా కోపానికి గురయ్యాడు. ఆ వీడియోలన్నీ సోషల్



మీడియాలో ఇప్పటికీ వైరల్ అవుతుంటాయి' అంటూ సరదాగా గిల్ వ్యాఖ్యానించాడు.గుజరాత్ టైటాన్స్ జట్టు ప్లేయర్ల గురించి గిల్ మాట్లాడాడు. 'కగిసో రబాడా, సిరాజ్, ఇషాంత్ శర్మ, ప్రసిద్ధ్ కృష్ణ, హోల్డర్ వంటి బౌలర్లు మా టీమ్‌లోఉన్నారు. వాళ్లే మా జట్టుకు ప్రధాన బలం. గత సీజన్‌లో ప్రసిద్ధ్ 25 వికెట్లు తీసి పర్పుల్ క్యాప్ గెలిచాడు. అయినప్పటికీ గుజరాత్‌కు టైటిల్ రాలేదు. మేం మంచి క్రికెటే ఆడాం. ట్రోఫీ గెలవకపోయినా మా స్థాయికి తగ్గ ప్రదర్శన చేశాం. ఈసారి మా తప్పులను సరిచేసి మరింత బలంగా తిరిగొస్తాం' అని గిల్ వెల్లడించాడు. మరోవైపు కోచ్ నెహ్రా తనదైన శైలిలో స్పందిస్తూ 'ఆడేది వాళ్లే.. నేను బయట కూర్చుంటాను' అంటూ సరదాగా చెప్పడంతో హాల్‌లో నవ్వులు వెల్లువెత్తాయి. ఇక ఈ సీజన్‌లో గుజరాత్ తమ తొలి మ్యాచ్‌ను పంజాబ్ కింగ్స్‌తో మార్చి 31న న్యూ చండీగఢ్‌లో ఆడనుంది.

## ఒక కోచ్‌గా గంభీర్‌కు అసలైన సవాళ్లు ముందున్నాయి: సౌరభ్ గంగూలీ

: టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ స్వభావం గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. గతంలో ప్లేయర్‌గా, ఇప్పుడు కోచ్‌గా అతడి దూకుడుతనం మాత్రం తగ్గలేదు. దానివల్ల పలుసార్లు గొడవలు కూడా జరిగిన విషయం తెలిసిందే. ఐపీఎల్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్‌కు మెంటార్‌గా ఉన్న సమయంలో విరాట్ కోహ్లీతో గొడవ కూడా అలాంటి కోవకు చెందినదే. అయితే గంభీర్ స్వభావంపై టీమిండియా క్రికెట్ దిగ్గజం సౌరభ్ గంగూలీ స్పందించాడు. గౌతీకి పలు సూచనలు చేశాడు.'గంభీర్ ఆగ్రహ స్వభావం క్రికెట్ ప్రపంచానికి కొత్తేమీ కాదు. అతడు కాస్త మొరటుగా, రూడ్‌గా ఉంటాడు. కానీ గుణం మాత్రం గొప్పది. ప్రత్యర్థులకు గట్టిపోటీనిచ్చే ప్లేయర్లలో గౌతీ ఒకడు. గంభీర్ జట్టు విజయమే లక్ష్యంగా పనిచేస్తాడు. ప్లేయర్లందరూ సమిష్టిగా ఉండాలని కోరుకుంటాడు. గంభీర్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత టీమిండియాకు రెండు ఐసీసీ ట్రోఫీలు వచ్చాయి. అతడి నేతృత్వంలో టీమిండియా ఛాంపియన్స్ ట్రోఫీ 2025, టీ20 ప్రపంచ కప్ 2026 గెలుచుకుంది.అయితే అతడికి అసలు పరీక్ష ముందుంది. సౌతాఫ్రికా వేదికగా జరగనున్న వన్డే ప్రపంచ కప్ 2027 గంభీర్ ముందున్న అతిపెద్ద లక్ష్యం. అక్కడి పరిస్థితులు అతడికి సవాలుగా మారుతాయి. అయినప్పటికీ అన్నింటినీ ఎదుర్కొని విజయవంతమవుతాడనే నమ్మకం నాకుంది. కొంచెం మొరటు స్వభావాన్ని తగ్గించుకుంటే సరిపోతుంది. అయితే గంభీర్ టెస్ట్ క్రికెట్ విషయంలో మాత్రం కాస్త మెరుగుపడాల్సిన అవసరం ఉంది. పిచ్‌లపై ఎక్కువ దృష్టి పెట్టకుండా మంచి వికెట్లపై ఆడే విధానాన్ని అవలంబిస్తే ఫలితాలు మెరుగవుతాయి. ఓ కోచ్‌గా గంభీర్ కొత్తగా ఏం నిరూపించుకోవాల్సిన అవసరం లేదు' అని గంగూలీ వెల్లడించాడు.




## లైంగిక ఆరోపణలు ఎదుర్కొంటున్న స్టార్ పేసర్ యశ్‌పై ఆర్సీబీ కీలక వ్యాఖ్యలు



అత్యాచార ఆరోపణలు ఎదుర్కొంటున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్టార్ పేసర్ యశ్ దయాల్‌ను మేనేజ్మెంట్ పక్కనబెట్టింది. మరికొద్ది రోజుల్లో ప్రారంభం కానున్న ఐపీఎల్2026లో యశ్ ఆడబోడని ఆర్సీబీ స్పష్టం చేసింది. అతడి వ్యక్తిగత కారణాలతోనే ఈ సీజన్ మ్యాచులకు దూరం కానున్నాడని తెలిపింది. అయితే అతడితో మేనేజ్మెంట్ చేసుకున్న ఒప్పందం కొనసాగుతుందని ఆర్సీబీ వెల్లడించింది.ఇవాళ(మంగళవారం) ఆ జట్టు క్రికెట్ డైరెక్టర్ మో బోబాట్ మీడియాతో మాట్లాడారు. 'యశ్ దయాల్ ఈసారి జట్టులో చేరడం లేదు. అతను కొన్ని వ్యక్తిగత సమస్యలను ఎదుర్కొంటున్న విషయం అందరికీ తెలిసిందే. మేం ఇప్పటి వరకు అతడికి ఎంతో అండగా నిలిచాం. ఇందులో భాగంగానే అతన్ని వేలంలోకి వదిలేయకుండా రిటైన్ చేసుకున్నాం. మేం అతన్ని జట్టులో కొనసాగించాలని అనుకున్నాం. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో అతను జట్టులో చేరడం జట్టుకు, అతనికి మంచిది కాదని భావించి ఈ సీజన్‌కు దూరంగా ఉంచాలని నిర్ణయించాం. అతనికి మా మద్దతు ఎప్పుడూ ఉంటుంది. ఈ ఆరోపణల నుంచి అతడు బయటపడే వరకు మేం అతనితో టచ్‌లోనే ఉంటాం' బోబాట్ స్పష్టం చేశాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో యశ్ దయాల్ 13 వికెట్లతో ఆర్సీబీ విజయంలో కీలక పాత్ర పోషించాడు. అతని గైర్హాజరీ జట్టు తీరని లోటని క్రీడా నిపుణులు భావిస్తున్నారు.గతేడాది జూలైలో దయాల్‌పై రెండు వేర్వేరు రాష్ట్రాల్లో లైంగిక వేధింపుల కేసులు నమోదయ్యాయి. అందులో ఒకరు మైనర్ కావడంతో పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ కేసులో అతడిని అరెస్టు చేయొద్దంటూ అలహాబాద్ హైకోర్టు స్టే ఇచ్చింది. అయితే రాజస్థాన్ లో నమోదైన కేసులో మాత్రం అతడు బెయిల్‌పై ఉన్నాడు. ఈ క్రమంలోనే గత నెలలో యశ్ దయాల్ రహస్యంగా పెళ్లిచేసుకున్నాడు. ప్రముఖ కంటెంట్ క్రియేటర్ శ్వేతా పుండీర్‌తో కలిసి వివాహ బంధంలోకి అడుగుపెట్టాడు.

## ప్లేయర్లు తొలి మ్యాచ్ నుంచే ఫిట్‌గా ఉండాలి..

### రికీ పాంటింగ్ కీలక వ్యాఖ్యలు

మరికొద్ది రోజుల్లో ఐపీఎల్ 2026 ప్రారంభం కానుంది. మార్చి 28న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు చిన్నస్వామి స్టేడియం వేదికగా తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌తో ఈ మెగా టోర్నీకి తెరలేవనుంది. ఇప్పటికే ఆయా జట్లు తమ ప్రాక్టీస్‌ను ముమ్మరం చేశాయి. పంజాబ్ కింగ్స్ జట్టు సైతం మెగా లీగ్‌కు సన్నద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో పంజాబ్ కింగ్స్ జట్టు హెడ్ కోచ్ రికీ పాంటింగ్ కీలక వ్యాఖ్యలు చేశాడు.'ఇది శిక్షణ. ఇది సన్నద్ధత. మా తొలి మ్యాచ్ నుంచే మేం ఫిజికల్‌గా, టెక్నికల్‌గా, మెంటల్‌గా.. అన్ని విధాలుగా ఫిట్‌గా ఉండాలనుకుంటున్నాం. గతేడాది ప్లేయర్లు జట్టుకు ఏం అందించారు? దేనివల్ల మనం ఒక మంచి జట్టుగా ఏర్పడ్డాం? అనే విషయాలను ఒకసారి గుర్తు చేసుకోవాలని నేను కోరుకుంటున్నా. అయితే మనమందరం పొరపాట్లు చేస్తాం. అందులో తప్పే లేదు. ఈ ప్రయాణంలో నేను కూడా తప్పులు చేస్తాను. మీరందరూ తప్పులు చేస్తారు. క్యాచ్‌లు వదిలేస్తారు. చెత్త షాట్లు ఆడుతారు. చెత్త ఓవర్ వేస్తారు. కానీ మీ గేమ్ ప్లాన్‌కు కట్టుబడి ఉన్నంతకాలం.. మీరు ఒక తప్పు చేసినా, నా దృష్టిలో అది తప్పు కాదు. క్రికెట్‌లో ఇవన్నీ సహజం. అది ఆటలో ఒక భాగం' అని రికీ పాంటింగ్ అన్నాడు.



## ఐపీఎల్ 2026 వేళ.. బీసీసీఐ సరికొత్త నిబంధనలు!

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026.. మరో నాలుగు రోజుల్లో ప్రారంభం కానుంది. మార్చి 28న ఆర్సీబీ-ఎస్ఆర్‌హెచ్‌తో ఈ మెగా టోర్నీకి తెరలేవనుంది. ఈ నేపథ్యంలో బీసీసీఐ అన్ని ఫ్రాంచైజీలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. టోర్నీ ఆరంభానికి ముందే జట్లు పాటించాల్సిన ప్రాక్టీస్ సెషన్లు, పిచ్ నిర్వహణకు సంబంధించి కఠిన మార్గదర్శకాలను విడుదల చేసింది.

**ప్రాక్టీస్ సెషన్ రూల్స్..**

ఒక జట్టు ఉపయోగించిన పిచ్‌లు, నెట్స్‌లను ఇతర జట్లు ఉపయోగించకూడదు. ప్రతి సెషన్‌కు తాజాగా సిద్ధం చేసిన పిచ్‌లను తప్పనిసరిగా అందించాలి.



మ్యాచ్ జరిగే రోజు ప్రాక్టీస్‌కు అనుమతి లేదు. ప్రధాన ప్రాంగణంలో ఎలాంటి ఫిట్‌నెట్ టెస్ట్ జరగదు.

ప్రాక్టీస్ రోజుల్లో గుర్తింపు పొందిన సిబ్బందిని మాత్రమే డ్రెస్సింగ్ రూమ్, మైదానంలోకి అనుమతిస్తారు.

ఆటగాళ్ల కుటుంబ సభ్యులు, స్నేహితులు వేరే వాహనంలోనే ప్రయాణించాలి. హాస్పిటాలిటీ ఏరియా నుంచి జట్టు ప్రాక్టీస్‌ను వీక్షించే అవకాశం వీరికి కల్పిస్తారు.


త్రో డౌన్ స్పెషలిస్ట్, నెట్ బౌలర్లు వంటి అదనపు సహాయక సిబ్బంది జాబితా వివరాలను బీసీసీఐకి సమర్పించాలి. ఆమోదం పొందిన తర్వాతే వీరికి గుర్తింపు పత్రాలు జారీ చేస్తారు.

ఆటగాళ్లు ప్రాక్టీస్‌కు వచ్చేటప్పుడు టీమ్ బస్‌ను మాత్రమే ఉపయోగించాలి.

**మ్యాచ్ డే రూల్స్..**పీఎంవోఏ నుంచి గుర్తింపు పొందిన సిబ్బంది మ్యాచ్ రోజు తమ ఐడీని తీసుకురావడం తప్పనిసరి.ఆరెంజ్, పర్పుల్ క్యాప్ దక్కించుకున్న ప్లేయర్లు.. అవి మ్యాచ్ సమయంలో కచ్చితంగా ధరించాలి.

మ్యాచ్ అనంతరం బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో ఫ్లాపీలు, స్లీవ్ లెస్ జెర్సీలు ధరించేందుకు ఆటగాళ్లకు అనుమతి లేదు. రూల్ పాటించకపోతే తొలిసారి హెచ్చరిక, రెండో సారి జరిమానా విధిస్తారు.

ప్లేయర్ల జెర్సీ నంబర్లలో మార్పు ఉంటే.. ఆయా ఫ్రాంచైజీలు నిబంధనల ప్రకారం 24 గంటల ముందే ఆ వివరాలు తెలియజేయాలి.




# క్రేజీ డైరెక్టర్‌తో పవన్ పవర్‌ఫుల్ పొలిటికల్ థ్రిల్లర్!



పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ ఏపీ రాజకీయాలలో బిజీగా ఉంటూనే సినిమాలకు టైమ్ కేటాయిస్తున్నారు. ఒక్కో సినిమాకు పర్‌ఫెక్ట్ వర్కింగ్ డేస్‌ని సెట్ చేసుకుని అటు పాలిటిక్స్‌ని, ఇటు సినిమాలని బ్యాలెన్స్ చేస్తున్నారు. సినిమాల కోసం సరికొత్త ఫార్ములాని ఫాలో అవుతున్న పవన్ కల్యాణ్ అదే ప్లానింగ్‌తో ఇటీవల 'ఓజీ', హరీష్ శంకర్ డైరెక్షన్‌లో రూపొందిన 'ఉస్తాద్ భగత్‌సింగ్' వంటి సినిమాలని పూర్తి చేసి ప్రేక్షకుల ముందుకు తీసుకురావడం తెలిసిందే. రీసెంట్‌గా విడుదలైన 'ఉస్తాద్ భగత్‌సింగ్' బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లని రాబడుతూ ఫ్యాన్స్‌ని ఆకట్టుకుంటోంది. 'గబ్బర్‌సింగ్' వంటి బ్లాక్ బస్టర్ తరువాత హరీష్ శంకర్‌తో కలిసి పవన్ చేసిన సినిమా కావడంతో అభిమానుల్లో సహజంగానే భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఆ అంచనాలకు తగ్గట్టే భారీ స్థాయిలో థియేటర్లలోకి వచ్చేసిన 'ఉస్తాద్ భగత్‌సింగ్' బాక్సాఫీస్ వద్ద మంచి టాక్‌తో రన్నవుతోంది. ఇదిలా ఉంటే ఈ మూవీ తరువాత పవన్ కల్యాణ్ స్టైలిష్ డైరెక్టర్ సురేందర్‌రెడ్డితో కలిసి ఓ భారీ యాక్షన్ డ్రామాని చేయడానికి రెడీ అవుతున్న విషయం తెలిసిందే. రామ్ తాళ్లూరి ఈ మూవీని నిర్మించబోతున్నారు. దర్శకుడు, రచయిత వక్కంతం వంశీ ఈ మూవీకి రచనా సహకారం అందిస్తున్నారు. గత నాలుగేళ్లుగా వాయిదా పడుతూ వస్తున్న ఈ ప్రాజెక్ట్ త్వరలో సెట్స్‌పైకి వెళ్లబోతోంది. వరుస ఫ్లాపుల్లో ఉన్న సురేందర్‌రెడ్డి ఈ మూవీతో ఎలాగైనా బ్లాక్ బస్టర్ హిట్‌ని సొంతం చేసుకుని మళ్లీ ట్రాక్‌లోకి రావాలని భావిస్తున్నారట. ఇందులో భాగంగానే పవన్‌కు తగ్గ పర్‌ఫెక్ట్ స్టోరీని రెడీ చేసి ఓకే చెప్పించుకుని ప్రస్తుతం దీనికి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ పనుల్లో బిజీగా ఉన్నారు. త్వరలోనే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన మరిన్ని వివరాల్ని వెల్లడించనున్నారు. ఈ ప్రాజెక్ట్‌తో పాటు పవర్ స్టార్ పవన్‌కల్యాణ్ తాజాగా మరో క్రేజీ డైరెక్టర్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసినట్టుగా తెలిసింది. 'ప్రస్థానం' సినిమాతో దర్శకుడిగా మంచి గుర్తింపుని సొంతం చేసుకున్న దేవా కట్టా రీసెంట్‌గా పవన్‌కు ఓ పవర్ ఫుల్ పొలిటికల్ థ్రిల్లర్ స్టోరీని వినిపించారట. స్టోరీ అదిరిపోవడం, సమకాలీన రాజకీయాలకు అద్దంపట్టేలా ఉండటంతో పవన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారట. ఇప్పటికే స్క్రిప్ట్‌ని పర్‌ఫెక్ట్‌గా లాక్ చేసిన దేవా కట్టా ఇందులో పవన్ కల్యాణ్ పొలిటికల్ భావజాలాన్ని, ఆయన సిద్ధాంతాలని ప్రతిబింబించేలా క్యారెక్టర్‌ని పవర్ ఫుల్‌గా డిజైన్ చేశారట. గతంలో పవన్ తన భావాలని తెరపై ఆవిష్కరిస్తూ 'సత్యాగ్రహి' మూవీ చేయాలనుకున్నారు. అదే ఫార్ములా స్టోరీతో పక్కాగా పవన్ భావజాలాన్ని ప్రతిభింబిస్తూ దేవా కట్టా పవర్ ఫుల్ పొలిటికల్ థ్రిల్లర్‌ని రెడీ చేశాడట. కమర్షియల్ హంగులతో తెరపైకి రానున్న ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన మరిన్ని వివరాల్ని త్వరలోనే మేకర్స్ అధికారికంగా ప్రకటించనున్నారని తెలిసింది.

# రాశి తెలివైన ప్లాన్.. మరి శ్రీలీల సంగతేంటి?



టాలీవుడ్ లో గ్లామర్ స్టార్ హీరోయిన్ల పరిస్థితిపై ఇప్పుడు సోషల్ మీడియాలో ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. ఒకప్పుడు వరుస ఆఫర్లతో బిజీగా ఉన్న కొంతమంది హీరోయిన్లు ఇప్పుడు ఆశించిన స్థాయిలో బాక్సాఫీస్ వద్ద విజయాలు సాధించలేక ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా యంగ్ బ్యూటీలు శ్రీలీల, రాశి ఖన్నా వంటి హీరోయిన్ల కెరీర్ పై ఆ చర్చ మరింత ఎక్కువగా జరుగుతోంది. ఇప్పటికే యూత్ లో మంచి క్రేజ్ సంపాదించిన శ్రీలీల ఇటీవల భారీ ప్రాజెక్టుల్లో నటించినప్పటికీ, అవి బాక్సాఫీస్ వద్ద పెద్దగా ప్రభావం చూపలేకపోయాయి. పవన్ కళ్యాణ్ తో కలిసి ఇటీ నటించిన ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాపై భారీ అంచనాలు ఉండగా, ఆశించిన రేంజ్ లో రాణించలేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో శ్రీలీల కెరీర్ ప్లాన్ పై ఇప్పుడు ఇండస్ట్రీలో కొత్త డౌట్స్ వినిపిస్తున్నాయి. ఎలా తెలుసుకోవాలి! మరోవైపు రాశి ఖన్నా పరిస్థితి కూడా అంత భిన్నంగా లేదు. ఆమె నటించిన కొన్ని సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాలు ఇవ్వలేదు. అయితే, రాశి మాత్రం పరిస్థితిని అర్థం చేసుకుని ముందుగానే తెలివైన ప్లాన్ ను రెడీ చేసుకున్నట్లు కనిపిస్తోంది. సినిమాల్లో అవకాశాలు తగ్గుతున్న వేళ, ఆమె ఓటీటీ ప్లాట్ ఫామ్స్ వైపు అడుగులు వేసింది. వెబ్ సిరీస్ లు, డిజిటల్ కంటెంట్ ద్వారా కొత్త ప్రేక్షకులను ఆకర్షించడానికి ప్రయత్నిస్తోంది. ఆ ప్లాన్ రాశి ఖన్నాకు కొంతవరకు ప్లస్ అయిందని చెప్పాలి. ఓటీటీ ప్రాజెక్టులు ఆమెకు కొత్త ఇమేజ్ ను తీసుకువచ్చాయి. కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా, నటిగా తన టాలెంట్ చూపించడానికి ఆ ప్లాన్ సహాయపడుతుంది. కానీ శ్రీలీల మాత్రం ఇంకా అలాంటి ఆప్షనల్ ప్లాన్ వేసుకున్నట్లు కనిపించడం లేదు. ప్రస్తుతం ఆమె థియేట్రికల్ సినిమాలపైనే ఆధారపడుతున్నట్టు తెలుస్తోంది. ఇది ఒకవైపు రిస్క్ గా మారే అవకాశం ఉందని సినీ ప్రియులు ఇప్పుడు అభిప్రాయపడుతున్నారు. ఎందుకంటే వరుసగా సినిమాలు ఆశించిన స్థాయిలో ఆడకపోతే, హీరోయిన్లకు అవకాశాలు తగ్గే ప్రమాదం ఉంటుంది. ఇండస్ట్రీలో నిలదొక్కుకోవాలంటే మార్పులకు తగినట్టు అడుగులు వేయాల్సిందే. గతంలో అనేకమంది హీరోయిన్లు కూడా ఇలాంటి పొజిషన్ ను ఎదుర్కొని, వెబ్ సిరీస్ లు లేదా ఇతర భాషల్లో సినిమాలు చేస్తూ తిరిగి బిజీ అయ్యారు. రాశి కూడా అదే ప్లాన్ తో ముందుకు వెళ్లడం ఆమెకు హెల్ప్ అవుతుంది ఇప్పుడు ప్రశ్న ఏంటంటే.. శ్రీలీల కూడా అలాగే చేస్తుందా? లేక థియేట్రికల్ సినిమాల ద్వారానే తిరిగి సక్సెస్ ట్రాక్ లోకి వస్తుందా? అన్నది ఆసక్తికరంగా మారింది. ఆమె టాలెంట్, డ్యాన్స్ స్కిల్స్ దృష్ట్యా మంచి అవకాశాలు ఇంకా రావచ్చు. అయితే వాటిని ఎలా యూజ్ చేసుకుంటుందన్నదే ఆమె ఫ్యూచర్ ను నిర్ణయించనుంది. దీంతో ఇప్పుడు అందరి దృష్టి శ్రీలీల డిసిషన్స్ పై నిలిచింది.

# శేష్ సినిమాతో లక్ ను టెస్ట్ చేసుకున్న బాలీవుడ్ స్టార్ కిడ్



జైన్ మేరీ ఖాన్ ఇండియన్ సినీ పరిశ్రమలో నెమ్మదిగా గుర్తింపును తెచ్చుకుంటున్న హీరోయిన్. ఇప్పుడామె టాలీవుడ్‌లోకి అడుగుపెడుతూ డెకాయిట్ అనే బైలింగువల్ యాక్షన్ థ్రిల్లర్‌తో తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సినిమాలో ఆమె అడివి శేష్ తో కలిసి స్క్రీన్ ను షేర్ చేసుకోబోతుంది. ఇది జైన్ కెరీర్‌లో ఓ కీలక మలుపుగా భావించవచ్చు. ఏప్రిల్ 10న రిలీజ్ కు రెడీ అవుతున్న ఈ సినిమా, జైన్‌కు కొత్త భాషలో తన టాలెంట్ ను ప్రూవ్ చేసుకునే వేదికగా నిలవనుంది. పోలీసాఫీసర్ పాత్రలో జైన్ ఈ సినిమాలో జైన్ ఒక పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనుంది. గ్లామర్ కంటే పాత్రలోని తీవ్రతకు ప్రాధాన్యం ఉన్న ఈ రోల్, ఆమె నటనలోని లోతును చూపించడానికి మంచి అవకాశం ఇస్తోంది. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో జైన్ ఖాకీ యూనిఫారంలో కనిపించిన తీరు, ఈ పాత్రలో సీరియస్‌నెస్ మరియు బలం ఎంత ముఖ్యమో సూచిస్తోంది. ప్రముఖ సినీ ఫ్యామిలీ నుంచి వచ్చిన జైన్ జైన్ మేరీ ఖాన్ ఓ ప్రముఖ సినీ కుటుంబానికి చెందిన నటి. ఆమె తండ్రి మన్సూర్ అలీ ఖాన్ కాగా, బాలీవుడ్ స్టార్ ఆమిర్ ఖాన్ ఆమెకు దగ్గరి బంధువు. ఈ నేపథ్యం ఆమె సినీ ఇండస్ట్రీ ఎంట్రీని సులభతరం చేసినప్పటికీ, ఆమె ఇప్పటివరకు ఎంచుకున్న ప్రాజెక్టులు మాత్రం ఒక క్రమబద్ధమైన ప్రయాణాన్ని సూచిస్తున్నాయి. ఓటీబ. సీరియల్ కిల్లర్, మోనికా, ఓ మై డార్లింగ్, మేడ్ ఇన్ హెవెన్ సీజన్2 లాంటి ప్రాజెక్ట్స్ ద్వారా ఆమె విభిన్నమైన పాత్రలను అన్వేషిస్తూ తన యాక్టింగ్ ను మెరుగుపరుచుకుంది. డెబ్యూ మాత్రమే కాదు, పరీక్ష కూడా! డెకాయిట్ సినిమా జైన్ కు కేవలం తెలుగు డెబ్యూ మూవీ మాత్రమే కాదు, బలమైన నటీనటుల మధ్య తన స్థానాన్ని స్థిరపరుచుకునే పరీక్ష కూడా. ఈ సినిమాలో అనురాగ్ కశ్యప్ మరియు అతుల్ కులకర్ణి లాంటి ఎంతో అనుభవజ్ఞులైన నటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ స్థాయి నటులతో స్క్రీన్ షేర్ చేసుకోవడం కొత్తగా వచ్చిన నటికి ఒక సవాలుగా మారుతుండగా, అదే సమయంలో తన టాలెంట్ ను నిరూపించుకునే అవకాశాన్ని కూడా ఇస్తుంది. ఇండస్ట్రీ దృష్టిలో చూస్తే, బాలీవుడ్ నుంచి టాలీవుడ్‌కి మారుతున్న నటీనటుల ట్రెండ్ ఇటీవలి కాలంలో పెరుగుతోంది. ఈ నేపథ్యంలో జైన్ ఎంట్రీ కూడా ఆసక్తికరంగా మారింది. భాషా పరిమితులను దాటుతూ విభిన్న మార్కెట్లలో అవకాశాలు వెతుక్కోవడం నటుల కెరీర్‌ను విస్తరించే దిశగా కీలకంగా మారుతోంది. మొత్తానికి, డెకాయిట్ సినిమా జైన్ మేరీ ఖాన్‌కు ఒక టర్నింగ్ పాయింట్‌గా నిలిచే అవకాశం ఉంది. ఈ సినిమా సక్సెస్ అయితే జైన్‌కు హిందీతో పాటూ, సౌత్ సినిమాల్లో కూడా అవకాశాలు పెరగొచ్చు. అలాగే, కేవలం స్టార్ కిడ్ అనే ట్యాగ్‌కు మించి, ఒక వెర్సటైల్ నటిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపును ఏర్పరచుకునే అవకాశం కూడా ఉంటుంది.






# టోవినో కొత్త మూవీ టీజర్.. ఏదో స్పెషల్ కాన్సెప్ట్ లా ఉందే..

మాలీవుడ్ ఇండస్ట్రీలో రియలిస్టిక్, క్రైమ్, సస్పెన్స్ థ్రిల్లర్ కథలతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న హీరో టోవినో థామస్ మరో పాన్ ఇండియా ప్రాజెక్టుతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఇప్పటికే మిన్నల్ మురళి, 2018, అన్వేషిప్పిన్ కండేతుమ్, ఆర్మ్ వంటి సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన టొవినో, ఇప్పుడు పళ్లి చట్టంబి అనే పీరియాడికల్ యాక్షన్ డ్రామాతో అలరించనున్నారు. ఆ చిత్రానికి డీజో జోస్ ఆంటోనీ దర్శకత్వం వహిస్తుండగా, కయాదు లోహర్ హీరోయిన్‌గా నటిస్తోంది. నౌఫల్, బ్రిజీష్, చాణుక్య చైతన్య చరణ్ ఆ సినిమాను నిర్మిస్తున్నారు. మలయాళంతో పాటు తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషల్లో ఒకేసారి విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. 2026 ఏప్రిల్ 9న మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. అందులో టొవినో థామస్ మాస్ లుక్ లో ఫెరోషియస్ గా కనిపించి అభిమానుల్లో ఆసక్తి రేపారు. 1950–60 బ్యాక్ డ్రాప్ తో సాగే కథలో టొవినోను ఇప్పటివరకు చూడని విధంగా చూపించనున్నట్లు సమాచారం. తాజాగా విడుదలైన టీజర్ కూడా సినిమాపై అంచనాలను పెంచుతోంది. "పిశాచాలు ఉండే ప్రదేశమది. నీతో ఎన్ని సార్లు చెప్పాలి.. ఆ ప్రదేశం వైపు కన్నెత్తి కూడా చూడొద్దని" అనే బ్యాక్ గ్రౌండ్ డైలాగ్ తో టీజర్ ప్రారంభమవుతుంది. ఆ తర్వాత టొవినో పాత్ర రివీల్ చేస్తూ, "దేవుని అనుగ్రహం ఉంటే దేవాలయంపై ఏ పిశాచి నీడ పడదు" అనే డైలాగ్ ఆసక్తి మరింత పెంచుతుంది. దీంతో టీజర్ ద్వారా సినిమాలో మిస్టరీ, భయం, యాక్షన్ ఎలిమెంట్స్ ఉన్నట్లు తెలుస్తోంది. "మనుషులు, సైతాలు ఎక్కడ ఉంటాయో అక్కడ దేవుని పని ఏమిటి?" అనే ప్రశ్న కథలో మెయిన్ ఎలిమెంట్ గా ఉండబోతుందని అర్థమవుతోంది. చివర్లో అగ్నితో కూడిన ఆయుధంతో టీజర్ ముగియడం హైలైట్ గా నిలిచింది. స్టోరీని పూర్తిగా రివీల్ చేయకుండా కట్ చేసిన టీజర్ ప్రేక్షకుల్లో ఆసక్తి పెంచుతోంది. ముఖ్యంగా యాక్షన్ సన్నివేశాల్లో టొవినో పవర్ ఫుల్ గా కనిపిస్తూ ఆకట్టుకుంటున్నారు. సినిమా ఓ విభిన్నమైన కాన్సెప్ట్ తో రూపొందుతున్నట్లు స్పష్టమవుతోంది. చిత్రంలో విజయ రాఘవన్, సుధీర్ కరమన, వినోద్ కేదమంగళం, ప్రశాంత్ అలెగ్జాండర్ తదితరులు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. టిజో టోమి సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, జోక్స్ బిజోయ్ సంగీతం సమకూరుస్తున్నారు. అయితే మూవీ టైటిల్ పళ్లి చట్టంబి అనే పదానికి రౌడీ లేదా లోకల్ గూండా అనే అర్థం ఉంది. దీంతో 1950–60 కాలంలో జరిగిన ఘటనల ఆధారంగా సినిమాను తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. ఏదేమైనా మిస్టరీ, యాక్షన్, పీరియాడికల్ బ్యాక్ డ్రాప్.. అన్నీ కలిసిన ఆ సినిమా టొవినో కెరీర్ లో మరో ప్రత్యేక చిత్రంగా నిలిచే అవకాశం కనిపిస్తోంది. టీజర్ తోనే మంచి బజ్ క్రియేట్ చేసిన ఆ మూవీ విడుదల తర్వాత ఎలాంటి హిట్ అవుతుందో వేచి చూడాలి.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**